Truth of News

# సూర్య వాస్తవం

http://www.suryavastavam.in

చీఫ్ ఎడిటర్ : మహ్మద్ షఫీ అహ్మద్

మంగళవారం, 03 సెప్టెంబర్ విజయవాడ | సంపుటి: 01 - సంచిక : 85 | పేజీలు : 08 వెల రూ.6.50

Published from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi



జయహో వైఎస్ఆర్

IRS PUBLICATIONS

irspublications12@gmail.com



# బెజవాడ మునిగింది..!

- మొద్దు నిద్ర వీడకుంటే ఎలా?
- అధికారుల తీరుపై సీఎం చంద్రబాబు ఆగ్రహం
- వరద ప్రాంతాల్లో క్షేత్ర స్థాయి పర్యటన అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులతో సమీక్ష
- సహాయక చర్యల్లో అధికారుల తీరుపై చంద్రబాబు తీవ్ర అసహనం
- తానే స్వయంగా రంగంలోకి దిగినా అధికారుల మొద్దు నిద్ర వీడకుంటే ఎలా
- అనుకున్న స్థాయిలో ఆహారం తెప్పించగలిగినా పంపిణీ విషయంలో జాప్యంపై మండిపడ్డారు
- జేసీబీపై ప్రయాణిస్తూ ముంపు ప్రాంతాలను పరిశీలించిన సీఎం చంద్రబాబు
- వరద సహాయ చర్యలపై కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి మంత్రి లోకేష్ నిరంతర సమీక్ష

**విజయవాడ-సూర్య వాస్తవం:**

వరద ప్రాంతాల్లో క్షేత్ర స్థాయి పర్యటన అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులతో సమీక్ష నిర్వహించారు. సహాయక చర్యల్లో అధికారుల తీరుపై చంద్రబాబు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ జాఢ్యాన్ని వదిలించుకోకుంటే సహించేదే లేదని హెచ్చరించారు. బాధితులకు సహాయ చర్యల విషయంలో ఇప్పటికీ కొందరు అధికారులు అలసత్వాన్ని వీడడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారుల పని తీరు ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చేలా ఉండాలని సూచించారు. తానే స్వయంగా రంగంలోకి దిగినా అధికారుల మొద్దు నిద్ర వీడకుంటే ఎలా అంటూ అధికారులకు సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. అనుకున్న స్థాయిలో ఆహారం తెప్పించగలిగినా పంపిణీ విషయంలో జాప్యంపై సమావేశంలో సమీక్షించారు. బుడమేరు ముంపు ప్రాంతంలో డ్యూటీలో ఉన్న కొందరు

- మిగతా 2లో..



## కేంద్ర ప్రభుత్వం పునరావాసం కల్పించాలి

### రాహుల్ గాంధీ



**న్యూఢిల్లీ-సూర్య వాస్తవం**

వరదలతో సతమతమవుతున్న ఎపి, తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం పునరావాస ప్యాకేజీ కల్పించాలని లోక్‌సభ పక్షనేత రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో వరద పరిస్థితిపై విచారం వ్యక్తం చేశారు. తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలకు బాసటగా నిలవాలని, సహాయ పునరావాస కార్యక్రమాల్లో పాలుపంచుకోవాలని కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు రాహుల్ గాంధీ విజ్ఞప్తి చేశారు. భారీ వర్షాలు, వరదలతో సమస్యలు ఎదుర్కొంటున్న ఎపి, తెలంగాణ ప్రజల బాగోగులపై తాను కలత చెందుతున్నానని,

- మిగతా 2లో..

## వరద ప్రాంతాల్లో జగన్ పర్యటన



**అమరావతి -సూర్య వాస్తవం:** విజయవాడలోని వరద ప్రాంతాల్లో వైసిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పర్యటించారు. సోమవారం ఉదయం పులివెందుల పర్యటన ముగించుకుని విజయవాడకు చేరుకున్న జగన్‌మోహన్‌రెడ్డి మొదట వారధి వద్ద కృష్ణా నది వరద ఉధృతిని పరిశీలించారు. ఈ సందర్భంగా రాణిపేటకు చెందిన ప్రజలు వచ్చి రీటెయినింగ్ వాల్ నిర్మాణం చేపట్టడం వల్ల తమ ఇళ్లలోకి నీళ్లు రాలేదని జగన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆయన సింగ్‌నగర్, యనమలకుదురు ప్రాంతాల్లో పర్యటించారు. వరద నీరు మోకాళ్లలోతుగా ప్రవహిస్తున్నా ఏమాత్రం లెక్క చేయక నీళ్లలో దిగి బాధితులకు అందుతున్న సాయం, బుడమేరు వరద ఉధృతి తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందంటూ ఆగ్రహించారు. విజయవాడ ముంపునకు గురికావడం వెనుక రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం

- మిగతా 2లో..

సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి



## ఘనంగా వైఎస్ఆర్ వర్ధంతి

### విజయమ్మ, వైఎస్ జగన్, షర్మిళ, భారతి ఘన నివాళులు





**వేంపల్లె-సూర్య వాస్తవం**

ఉమ్మడి రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసిన దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి లాంటి పాలకులు రాష్ట్రంలోని లేరని పిసిసి ఛీఫ్ షర్మిలా అన్నారు. సోమవారం ఇడుపులపాయి వ్యవసాయ క్షేత్రంలోని వైఎస్ఆర్ ఘాట్ వద్ద ఆమె విలేకరులతో మాట్లాడారు. మహానేత వైఎస్ఆర్ 15వ వర్ధంతిని జరుపుకోవడం జరుగుతున్నదని చెప్పారు. వైఎస్సార్ ముఖ్యమంత్రిగా ఉన్నది కేవలం 5 ఏళ్లు మాత్రమే అన్నారు. 5 ఏళ్లలో రాష్ట్ర అభివృద్ధి మరిచిపోలేనిది అన్నారు. వైఎస్సార్ మరణం తర్వాత 700 మంది చనిపోయారని వాళ్లందరికి కాంగ్రెస్ పార్టీ నివాళులు అర్పిస్తుందని చెప్పారు. వైఎస్సార్ ఆశయాలు ఒక్కటి అమలు కావడం లేదన్నారు. వైఎస్సార్ లాంటి పాలకులు మళ్లీ లేరని, అలాంటి పాలన మళ్లీ రాదని, వైఎస్సార్ హయాంలో సంక్షేమం, అభివృద్ధి సమానంగా జరిగిందని చెప్పారు. రాష్ట్రం విడిపోయి 10 ఏళ్లు అయ్యిందని కాని 10 ఏళ్లుగా అభివృద్ధి లేదని విమర్శించారు. ?ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉందన్నారు. ప్రత్యేక హెూదా రాలేదని, ?కడప స్టీల్ వైఎస్సార్ కల అన్నారు. వైఎస్సార్ మరణం తర్వాత జలయజ్ఞం అటకెక్కిందని తెలిపారు. అభివృద్ధిని బాబు, జగన్ నీరు గార్చారని చెప్పారు. జగన్ కడప బిడ్డ అయ్యి ఉండి ఇక్కడ అభివృద్ధి లేదని తెలిపారు. మహానాయకుడి ఆశయాలు ఒక్కటి అమలు కాలేదన్నారు. బీజేపీని వైఎస్సార్ వ్యతిరేకించారని చెప్పారు. జగన్ మాత్రం బీజేపీతో దోస్తీ కట్టారని చెప్పారు. రాష్ట్రంలో వరదలపై షర్మిలా మాట్లాడుతూ.. ఈ వరదలు ఒక

- మిగతా 2లో..

## ఘనంగా వైఎస్ఆర్ వర్ధంతి

(మొదటి పేజీ తరువాయి)

అసాధారణ పరిణామం అని అన్నారు. ఇది ఘోర విపత్తు, ?ఈ విపత్తును ముందు అంచనా వేయలేకపోయారని విమర్శించారు. ప్రజలను అప్రమత్తం చేయలేకపోయారని అన్నారు. ఇంత టెక్నాలజీ ఉండి కూడా ఎలా అంచనా వేయలేకపోయారని అన్నారు. దీనికి చంద్రబాబు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఇది ప్రభుత్వం నిర్లక్ష్యం అన్నారు. కేంద్ర ప్రభుత్వం తక్షణ సహాయం చేయాలని చెప్పారు.

వైఎస్ఆర్ కడప జిల్లా వేంపల్లె మండలంలోని ఇడుపులపాయ వ్యవసాయ క్షేత్రంలోని వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఘాట్ వద్ద మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి, పిసిసి చీఫ్ షర్మిల వేర్వేరుగా నివాళులర్పించారు. రాజశేఖర్‌రెడ్డి 15వ వర్ధంతి సందర్భంగా సోమవారం జగన్ తన సతీమణి భారతి, తల్లి విజయమ్మతో కలిసి ఇడుపులపాయలోని వైఎస్ఆర్ ఘాట్ వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. వైఎస్ఆర్‌కు నివాళులర్పించి భావోద్వేగానికి లోనయ్యారు. తమ తండ్రి వైఎస్ఆర్‌కు నివాళులర్పించేందుకు మూడు రోజుల పర్యటనలో భాగంగా జగన్ పులివెందులకు వచ్చారు. వైఎస్ఆర్‌కు నివాళులర్పించిన అనంతరం ఇడుపులపాయ నుంచి విజయవాడకు వెళ్లారు.

## కేంద్ర ప్రభుత్వం పునరావాసం కల్పించాలి

(మొదటి పేజీ తరువాయి)

వరదల కారణంగా మరణించిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నానని సోమవారం ఎక్స్ వేదికగా రాహుల్ గాంధీ పోస్టు చేశారు. ఈ విపత్తుతో నష్టపోయిన ప్రజలను ఆదుకునేందుకు కేంద్ర ప్రభుత్వం, ఎపి ప్రభుత్వం తక్షణమే సమగ్ర పునరావాస ప్యాకేజ్‌లను కల్పించాలన్నారు.

## వరద ప్రాంతాల్లో జగన్ పర్యటన

(మొదటి పేజీ తరువాయి)

వుందన్నారు. వరదలపై ముందస్తు అంచనా వేయడంలో చంద్రబాబు ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని ఆరోపించారు. వరద బాధితులకు కనీసం తాగునీరు, ఆహారం కూడా అందించలేకపోతోందని అన్నారు. తక్షణం రాష్ట్ర ప్రభుత్వం వరద బాధితులను పూర్తిగా ఆదుకునేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జగన్ వెంట మాజీ మంత్రులు వెలంపల్లి శ్రీనివాస్, నాయకులు గౌతంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సింగ్ నగర్ లో రెండో రోజు సిఎం పర్యటన

**విజయవాడ-సూర్య వాస్తవం:**

విజయవాడలోని సింగ్ నగర్ వరద ప్రభావిత ప్రాంతాల్లో రెండో రోజు ఏపి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు పర్యటిస్తున్నారు. ఎన్డీఆర్ఎఫ్ బందంతో పాటు ప్రత్యేక బోటులో ఆయన పరిస్థితిని పరిశీలిస్తున్నారు. ”అండగా ఉంటాం.. దైర్యంగా ఉండండి.” అంటూ బాధితులకు సిఎం భరోసా ఇచ్చారు. సింగ్ నగర్ వరద ముంపు ప్రాంతాల్లో బాధితుల్లో ఆత్మ స్థైర్యం నింపి వారికి అందిస్తుంన్న సహాయక చర్యలు పరిశీలించేందుకు అర్ధరాత్రి ముఖ్యమంత్రి పర్యటించారు. స్వయంగా బాధితులతో మాట్లాడారు. అక్కడ నుంచి బయలుదేరి విజయవాడ కలెక్టరేట్ కు చేరుకున్నారు. కలెక్టరేట్ కు చేరుకున్న ముఖ్యమంత్రి మీడియాతో మాట్లాడుతూ మీడియా సమావేశం అనంతరం అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహిస్తామన్నారు. అర్ధరాత్రి దాటినా అలుపెరగకుండా వరద ప్రాంతాల్లో పర్యటించి వారి కష్టాలను చూసి బాధితులకు అందుతున్న సౌకర్యాలను అడిగి తెలుసుకున్నానన్నారు. సెక్యూరిటీ రీజన్స్ ప్రకారం వరద ముంపు ప్రాంతాల్లో పర్యటించ వద్దని చెప్పినా ప్రజలు ఇబ్బంది పడుతుంటే వారి దగ్గరికి వెళ్లకుండా ఎలా ఉంటామన్నారు. వరద ప్రాంతాల్లో తిరిగి బాధితులకు భరోసా ధైర్యం కల్పించిన ముఖ్యమంత్రి.. నేరుగా వరద బాధితులకు ముఖ్యమంత్రి ఆహారాన్ని అందజేసారు. బాధల్లో ఉన్న ప్రజలకు ధైర్యం చెప్పాలనే అర్ధరాత్రి అయినా వెళ్ళానని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా తెలియజేశారు. బాధితుల ఆత్మస్థైర్యం దెబ్బతినకూడదని ఈ సందర్భంగా తెలిపారు. కొంతమంది రోగులు, వృద్ధులు కూడా ముంపులో చిక్కుకుని ఉండటం చూశానని అన్నారు. సమయం కొంచెం ముందు వెనుక అయినా ప్రతీ ఒక్కరినీ రక్షించి తీరుతాం అని తెలిపారు.




# బెజవాడ మునిగింది..!





(మొదటి పేజీ తరువాయి)

ఉన్నతాధికారుల కారణంగా పంపిణీలో జాప్యం అని ఓ మంత్రి వ్యాఖ్యానించారు. నాడు జగన్ భక్త అధికారులుగా ముద్రపడి, నాడు వైకాపాతో అంటకాగిన అధికారులు డ్యూటీలో ఉన్న చోట సమస్య తీవ్రంగా ఉందని చెప్పారు. పంపిణీ సక్రమంగా, వేగంగా జరగకుండా ఉద్దేశపూర్వకంగా ఆయా అధికారులు వ్యవహరిస్తున్న విషయం గుర్తించామని మరో మంత్రి చెప్పారు. క్షేత్ర స్థాయి పర్యటనలో స్వయంగా తన పరిశీలనకు వచ్చిన అంశాలను రాసుకుని వచ్చి మంత్రి సీఎంకు ఇచ్చారు. వీఆర్?లో ఉన్న డీఎస్పీ నుంచి డిఐజీ స్థాయి అధికారులు వరద బాధిత ప్రాంతాల్లో డ్యూటీకి వచ్చారు. ప్రభుత్వానికి చెడ్డపేరు తేవాలనే ఉద్దేశ్యంతో ఆయా అధికారులు సహాయ చర్యలను నిర్లక్ష్యం చేస్తున్నారని, ఆటంకాలు కల్పిస్తున్నారని సీఎం సమీక్షలో చర్చ జరిగింది. వివిధ వ్యవహారాల్లో ఆరోపణలు ఎదుర్కొని ప్రస్తుతం వీఆర్?లో ఉన్న కొల్లి రఘురామిరెడ్డి, విజయారావు, రఘువీరా రెడ్డి, శ్రీకాంత్, సత్యానంద్, గోపాలకృష్ణ వంటి అధికారులకు అక్కడ డ్యూటీలో ఉన్నారన్నారు. మంత్రి చెప్పిన సమాచారాన్ని తీవ్రంగా తీసుకున్న సీఎం ఆయా అధికారులు డ్యూటీలో ఉన్న ప్రాంతంలో పంపిణీకి ఆలస్యంపై నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. వీఆర్?లో ఉన్న ఆ అధికారులకు బందోబస్తులో భాగంగా అక్కడ డ్యూటీలు వేశామని అధికారులు తెలిపారు. పని చేయడం ఇష్టం లేకపోతే ఉద్యోగాలు వదిలేసి ఇంటికి వెళ్లాలని ప్రజలు బాధల్లో ఉన్న సమయంలో ఇలాంటి పోకడలను సహించేది లేదని హెచ్చరించారు. వరద పరిస్థితులపై చంద్రబాబు నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. విజయవాడలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో ఆయన దగ్గరుండి సహాయక చర్యలు చేపట్టారు. అటు ప్రజాప్రతినిధులు, ఇటు అధికారులను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతున్నారు. వరుసగా ఆయన సమీక్షలు నిర్వహిస్తూ సహాయ చర్యల గురించి ఆరా తీస్తున్నారు. ఈ క్రమంలోనే అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు ఇస్తున్నారు. పునరావాస కేంద్రాలకు వచ్చే వారికి దుస్తులు సిద్ధంగా ఉంచాలని చంద్రబాబు ఆదేశించారు. బాధితుల సెల్?ఫోన్ ఛార్జింగ్ కోసం పవర్ బ్యాంకులు కూడా ఏర్పాటు చేయాలని సూచించారు. కమ్యూనికేషన్?లో అంతరాయం ఏర్పడకుండా చూడాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఆహారంతో పాటు పండ్ల పంపిణీకి కూడా ఏర్పాట్లు చేయాలని స్పష్టం చేశారు. రానున్న రెండు రోజుల్లో బాధితులకు అందించేందుకు కూరగాయలు కూడా అందుబాటులో ఉంచుకోవాలని చెప్పారు. సమస్యను రెండు మూడు రోజుల పాటు ఎదుర్కొనేందుకు అధికార యంత్రాంగం సిద్ధంగా ఉండాలని చంద్రబాబు పిలుపునిచ్చారు.

బోట్లలో వెళ్లడానికి అవకాశం లేని పరిసరాల్లో హెలికాప్టర్ల ద్వారా ఆహారం, నీళ్లు, పాలు అందజేయాలని చంద్రబాబు అధికారులను ఆదేశించారు. మూడు పూటలా బాధితులకు ఆహారం అందించాలని సూచించారు. హార్ట్ పేషెంట్లు, చిన్నారులు, గర్భిణులను పునరావాస కేంద్రాలకు తరలించడానికి ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. బోట్లు ఎక్కడెక్కడ తిరుగుతున్నాయో మ్యాపింగ్ చేయాలని ఆదేశాలిచ్చారు. ఒకే ప్రాంతంలో సాయం అందించడం కాకుండా మారుమూల ప్రాంతాలకు కూడా వెళ్లాలని చెప్పారు. కృష్ణానదికి వస్తున్న వరదనీటిపైనా సమీక్ష నిర్వహించారు. మధ్యాహ్నానికి కొంతమేరకు వరద ప్రవాహం తగ్గుతుందని అంచనా వేస్తున్నారు. లంకగ్రామాల్లో సమస్యలపై స్థానిక అధికారులను అప్రమత్తం చేయమని కలెక్టర్లకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు.











**నాతో సహా అందరూ బృందాలుగా ఏర్పడాలి:** అంతకుముందు వరద సహాయక చర్యలపై ఉదయం సీఎం చంద్రబాబు సమీక్షించారు. ఒక్క రాత్రి ధైర్యంగా ఉండాలని ముంపు ప్రాంతాల ప్రజలకు హామీ ఇచ్చానని ముఖ్యమంత్రి తెలిపారు. ఆ హామీ నిలబెట్టుకునే దిశగా యంత్రాంగం పనిచేయాలన్నారు. కృష్ణానది కరకట్టపై వెంకటపాలెం వద్ద గండి పడే పరిస్థితిపై ఆరా తీశారు. గండిని పూడ్చగలిగామని చంద్రబాబుకు అధికారులు వివరించారు. రాజధాని రైతులు స్వచ్ఛందంగా చూపిన చొరవను ఆయన అభినందించారు. కరకట్ట వెంట గండి పడే ప్రాంతాల గుర్తింపునకు ప్రత్యేక బృందం ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. తనతో సహా అధికారులంతా బృందంగా ఏర్పడాలని చంద్రబాబు స్పష్టం చేశారు.

వరదల సహాయం కోసం ప్రభుత్వం కమాండ్? కంట్రోల్? రూమ్? ఏర్పాటు చేసింది. సాయం కావాల్సిన, ఆపదలో ఉన్నవారు ఫోన్? చేయొచ్చని అధికారులు తెలిపారు. వీఎంసీ కమాండ్? కంట్రోల్? రూమ్? నెంబర్? - ం91 81819 60909, వీఎంసీ ల్యాండ్?లైన్? నెంబర్? - 0866-2424172, 0866-2427485, కలెక్టరేట్? కంట్రోల్? రూమ్? నెం. - 0866-2575833, కలెక్టరేట్? టోల్? ఫ్రీ నెం. 18004256029, కలెక్టరేట్? టోల్?ఫ్రీ నెం. 112 , 1070







Truth of News
సూర్య వాస్తవం
http://www.suryavastavam.in

## సంపాదకీయం

### హైడ్రా లాంటి సంస్థలతోనే
# విపత్తుకు విముక్తి

వానలు, వరదలు వచ్చి ఎక్కడికక్కడ మునిగిపోతున్నాయి. కారణం ఒక్కటే... నీటి పారుదల వ్యవస్థలు దెబ్బతినడమే. దాదాపు 25 లక్షల గృహాలున్న హైదరాబాద్ నగరంలో నిజాం కాలం నుండి కొన్ని వేల నీటి కుంటలు, చెరువులు, సరస్సులు, నాలాలు ఉండేవి. అనేక తోటలతో అందమైన నగరంగా విలసిల్లింది. కానీ వాటిలో 60-70 శాతం అక్రమంగా ఆక్రమించి పెద్ద భవనాలు, పరిశ్రమలు, నివాస గృహాలు, ఫామ్ హౌస్‌లు, అపార్ట్ మెంట్లు, ఫార్మా సిటీలు నిర్మించారు అక్రమదారులు..భాగ్యనగరంలో వర్షాకాలం వస్తే చాలు నీరు ఉప్పొంగి రోడ్లను, గృహ సముదాయాలను వరద ముంచెత్తుతోంది. దీంతో నీటి వనరుల పరిరక్షణే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం "హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ ఎసెట్ మానిటరింగ్ అండ్ ప్రొటెక్షన్" (హైడ్రా)ను ఏర్పాటు చేసింది. నిబంధనలను ఉల్లంఘించి, చట్ట వ్యతిరేకంగా అక్రమ నిర్మాణాలు చేపడితే తప్పకుండా వాటిని కూల్చి వేయవలసిందే. దీనికి సామాన్య ప్రజల నుండి హృదయ పూర్వకంగా అభినందనలు ప్రభుత్వానికి వస్తున్నాయి.హైదరాబాద్ భాగ్యనగరంగా ప్రసిద్ధి. నిజాం రాజ్యానికి రాజధాని. 500 సంవత్సరాల పైబడిన పురాతన చారిత్రక నగరం. ఈ నగరం ఇప్పుడు సురక్షిత, ఆవాసయోగ్యమైన, విశ్వనగరంగా విఖ్యాతి గాంచింది. ఈ మహానగరంలో ఒక్క తెలుగు వారే కాక దేశంలోని ఇతర ప్రాంతాల ప్రజలు ఉద్యోగ, ఉపాధి కోసం వచ్చి ఇక్కడ స్థిరపడ్డారు. చిరు వ్యాపారం చేసుకునే వారి సంఖ్య కూడా గణనీయంగా పెరిగింది. కోటికి పైగా జనాభా వున్న రాజధానిలో ఫ్లోటింగ్ పాపులేషన్ కూడా సుమారు 1 లక్షా 50 వేల మంది ఉంటారని ప్రభుత్వ అంచనా. వీరందరికి తగినంతగా తాగునీరు, ఇతర అవసరాలకు సరిపడా నీటి వసతి అందించాల్సిన బాధ్యత ప్రభుత్వానిది.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌ను, తర్వాత తెలంగాణను వరుసగా పాలించిన ప్రభుత్వాలు.. చెరువులపై అక్రమ నిర్మాణాలకు అలవోకగా అనుమతులిచ్చేశాయి. దీంతో వర్షాకాలంలో నీరు సహజంగా ప్రవహించి చెరువులలోకి చేరకుండా ఈ అక్రమ కట్టడాలు అడ్డుకుంటున్నాయి. దీంతో ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరుగుతుంది. ట్రాఫిక్ నిలిచిపోయి ప్రజా జీవితం దుర్భర మౌతుంది.నీటి వనరుల పరిరక్షణే ధ్యేయంగా ఏర్పరచిన హైడ్రా ఉద్ధేశం చాలా మంచిది. నిబంధనలను ఉల్లంఘించి, చట్ట వ్యతిరేకంగా అక్రమ నిర్మాణాలు చేపడితే తప్పకుండా వాటిని కూల్చి వేయవలసిందే. అందుకే ప్రభుత్వానికి సామాన్య ప్రజల నుండి హృదయ పూర్వకంగా అభినందనలు వస్తున్నాయి. గతంలో హైకోర్టు, సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులు కూడా సానుకూలంగా ఉన్నాయి. ప్రభుత్వ, ప్రజల ఆస్తుల పరిరక్షణ ప్రస్తుత, భవిష్యత్ తరాలకు ప్రకృతి వనరుల పరిరక్షణ అవసరం. అయితే హైడ్రా పనితీరుపై కొన్ని విమర్శలు వస్తున్నప్పటికీ హైడ్రా సృష్టిస్తున్న సంచలనం అంతా ఇంతా కాదు.అయితే ఈ ప్రక్రియ ఆరంభ శూరత్వం కాకూడదు. ఇకముందు అక్రమ కట్టడాలు లేకుండా ప్రభుత్వ ఆస్తులకు కంచెలు వేయాలి. సైన్ బోర్డులు తగిలించాలి. నిష్పాక్షికంగా, పారదర్శకంగా, రాజకీయ పార్టీలకు అతీతంగా హైడ్రా చట్టబద్ధంగా పనిచేయాలి. అది నిరూపించడం కోసం మొదట కాంగ్రెస్ నాయకుల ఆక్రమణలపై కూల్చివేతలు ప్రారంభించి, విపక్షాల అక్రమ కట్టడాల జోలికి వెళ్లాలి. ప్రభుత్వం తనవారు, పరాయివారు అనే పక్షపాతం ఎట్టి పరిస్థితుల్లో చూపరాదు. చెరువులు, కుంటలు, ఇతర సహజ వనరుల రక్షణ చేపట్టాలి. ధనికులకు, పారిశ్రామిక వేత్తలకు, సినీ సెలబ్రిటీలకు అనుచిత మర్యాదలు చూపి చట్ట వ్యతిరేక చర్యలకు మద్దతు ఇవ్వరాదు. రాగ ద్వేషాలకు, రాజకీయ కక్ష సాధింపులకు హైడ్రాను వాడరాదు. స్వపక్షం, విపక్ష హోదాలకు అతీతంగా హైడ్రా పనిచేయాలి.అయితే, ఇప్పటికే అక్రమ కట్టడాలలో ఇళ్లు కొనుక్కున్న వారికి బిల్డర్స్ ఆస్తులను జప్తు చేసి నష్టపరిహారం ఇవ్వాలి. పేదవారి ఇళ్లను కూల్చినప్పుడు వారికి వెంటనే ప్రభుత్వ భూమి ఇవ్వాలి. లేదా ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలి. లేదా తగిన నష్టపరిహారం వెంటనే చెల్లించాలి. బిల్డర్లతో కుమ్మక్కై ఇష్టారీతిన రిజిస్ట్రేషన్లు, లేఅవుట్ పర్మిషన్లు ఇచ్చిన అధికారులపై చర్యలు తీసుకోవాలి. వారి ఆస్తులు జప్తు చేసి, జైలుకు పంపాలి. చెరువులపై కట్టిన కట్టడాలను కూల్చినప్పుడు కట్టడాల వ్యర్థాలను తీసివేసి చుట్టూ కంచె వేసి, పరిసర కాలనీ వాసులకు చెరువుల పరిరక్షణా బాధ్యతలను అప్పగించాలి. ప్రతి జిల్లాలోనూ హైడ్రా వంటి సంస్థలను ఏర్పాటు చేయాలి. చెరువులు, కుంటలు, నాలాలు చెక్ డ్యాముల పరిరక్షణకు, ప్రభుత్వ ఆస్తుల రక్షణకు ప్రజా సంఘాలను ఏర్పాటు చేసి వారికి బాధ్యత, అధికారాలు అప్పగించాలి. ప్రభుత్వ చిత్తశుద్ధే హైడ్రా విజయానికి ఆధారమవుతుంది.



# అధికారుల్లో హైడ్రా గుబులు

**హైదరాబాద్, సెప్టెంబర్ 2**



హైడ్రా చాలా కట్టడాలను నేలమట్టం చేసింది. ఇందులో కొన్ని ఇళ్లున్నాయి.. మరికొన్ని ఆఫీస్‌లున్నాయి. కన్వెన్షన్లు ఉన్నాయి.. కొన్ని కాలేజీ గేట్లున్నాయి. కానీ.. అది ఎవరిదైనా.. ఎవరికైనా.. ఏది కూల్చినా నష్టమే. అందులో ఎలాంటి డౌట్ లేదు. మరి వాళ్లలా కట్టడాలు నిర్మించడానికి కారణం ఎవరు? పర్మిషన్లు ఇచ్చింది ఎవరు? రోడ్లు వేసింది ఎవరు? కరెంట్ కనెక్షన్ ఇచ్చింది ఎవరు? ఇప్పుడు అవే కట్టడాలకు నోటీసులు ఇచ్చింది ఎవరు? కూల్చింది ఎవరు?ఈ ప్రశ్నలకు సమాధానాలు తెలియాలి. ఎందుకంటే ఇప్పుడు నోటీసులు అందుకున్న వారిలో మెజారిటీ ప్రజలు ఒకే ప్రశ్న వేస్తున్నారు. మేము ఇక్కడ ఇళ్లు, కార్యాలయాలు నిర్మించుకొని ఏళ్లు గడుస్తోంది. అన్ని డిపార్ట్‌మెంట్స్ నుంచి సరైన పద్ధతిలో పర్మిషన్స్ తీసుకున్నాం. అలా తీసుకున్నందుకే కదా కరెంట్ నుంచి నల్లా కనెక్షన్ వరకు అన్నీ ఇచ్చారు. మా కాలనీల్లో రోడ్లు కూడా వేశారు. మరి ఇన్నేళ్ల తర్వాత వచ్చి.. ఇప్పుడు నోటీసులు ఇచ్చి కూల్చేస్తామంటే ఎలా? అని ప్రశ్నిస్తున్నారు. నిజానికి చాలా బిల్డింగ్స్ బ్యాంకుల్లో లోన్లు తీసుకొని నిర్మించారు. ఇప్పటికి కూడా వాటికి ఈఎంఐలు చెల్లిస్తున్నారు. మరి ఇప్పుడా బిల్డింగ్స్ కూలిస్తే వారు ఉండేది ఎక్కడ? వారి అప్పుల సంగతేంటి? అనేది ఓ అంతు చిక్కని ప్రశ్న. మరి ప్రభుత్వం దీనిపై ఫోకస్ చేస్తుందా? లేదా?నిజానికి దీనికి అసలు కారణం ఈ కట్టడాల నిర్మాణాలకు అనుమతులు ఇచ్చిన వారిదే. ఎందుకంటే నిర్మాణాలకు అనుమతులు ఇవ్వకపోతే అసలు కట్టడాలు కట్టేవారే కాదు. అప్పుడు కూల్చాలన్న ఆలోచనే ఉండదు కదా. మరి పర్మిషన్‌లు ఇచ్చిన వారిపై కూడా కేసులు నమోదు చేస్తారా? అనే ప్రశ్నలు వచ్చాయి. అయితే ప్రభుత్వం కూడా వారిపై కేసులు నమోదు చేసేందుకు రంగం సిద్ధం చేస్తోంది. కానీ అదొక్కటే సరిపోదు.. ఎందుకంటే ఈ కూల్చివేతల వల్ల నష్టపోయిన వారికి తగిన నష్టపరిహారం కూడా వారే చెల్లించేలా చర్యలు తీసుకోవాలి. అప్పుడే మరో అధికారి ఇలాంటి అనుమతులు ఇచ్చేందుకు వణికిపోతాడు.ఒక్క అధికారులు మాత్రమే కాదు.. యజమానులకు ఈ ప్లేస్‌లు కట్టబెట్టిన వెంచర్ ఓనర్లను కూడా బాధ్యులను చేయాలి. తప్పుడు పత్రాలు సృష్టించి.. అధికారులను మ్యానేజ్ చేసి అనుమతులు సాధించి వెంచర్లు వేశారు. ఆ తర్వాత లబ్ధిదారులకు అమ్మి సొమ్ము చేసుకొని నోట్ల కట్టలు జేబులో కుక్కుకొని చేతులు దులుపుకున్నారు. ఇప్పుడు తమకేం సంబంధం లేదన్నట్టుగా ఉంది వారి వ్యవహారం. కాబట్టి.. వారిని కూడా బాధ్యులను చేసి చర్యలు తీసుకోవాల్సిందే.వారి నుంచి కూడా డబ్బులను రికవరీ చేయాల్సిందే.ఇక్కడ మరో ప్రశ్న కూడా ఉంది. ఇలా కూల్చివేతల కారణంగా రోడ్డు మీద పడే వారి పరిస్థితి ఏంటి? అక్రమంగా నిర్మాణాలు చేసిన వారిని నిర్మోహమాటంగా పక్కన పెట్టండి. కానీ.. అన్ని అనుమతులు తీసుకొని ఇప్పుడు ఇరుక్కుపోయిన వారి పరిస్థితి ఏంటి? వారికి ప్రభుత్వం పునరావాసం కల్పిస్తుందా? అనే ప్రశ్నలు వస్తున్నాయి.నిజానికి అక్రమంగా అనుమతిలిచ్చిన అధికారుల లిస్ట్ ఇప్పటికే ప్రిపేర్ అవుతోంది. జీహెచ్‌ఎంసీ,హెచ్‌ఎండీయే, రిగేషన్, రెవెన్యూ, కొన్ని మున్సిపాలిటీల అధికారులది చాలా కీలకపాత్ర. ఎఫ్టీఎల్ , బఫర్ జోన్లలో నిర్మాణాలకు గతంలో ఎన్వోసీలు ఇచ్చారు. కొన్నింటికి నకిలీ ఎన్వోసీలు అని తెలిసి కూడా అనుమతులిచ్చారు. వీరిలో ప్రస్తుతం ఇంకా బాధ్యతలు నిర్వహిస్తున్నవారు ఉన్నారు.. రిటైర్ అయినవారు కూడా ఉన్నారు. ఇప్పుడు వీరందరి లిస్ట్ తయారు చేసి చర్యలు తీసుకునేందుకు రెడీ అవుతోంది ప్రభుత్వం. దీంతో అధికారుల్లో టెన్షన్ మొదలైంది.నిజానికి ఇప్పటికే కొంతమంది అధికారులపై కేసులు కూడా నమోదయ్యాయి. బాచుపల్లి తహశీల్దార్ గా పనిచేసిన పూల్ సింగ్ చౌహాన్. నిజాంపేట నగరపాలక సంస్థ కమిషనర్ గా పనిచేసిన రామకృష్ణారావు. జీహెచ్‌ఎంసీ చందానగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ గా పనిచేసిన సుధాంశు. ఇలా మొత్తం ఆరుగురిపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. వీరు చేసిన ఘనకార్యాలు ఏంటంటే.. శిఖం భూమిని పట్టాభూమిగా చూపుతూ తప్పుడు నివేదికలు ఇవ్వడం. లే అవుట్ లకు అక్రమంగా అనుమతులు మంజూరు చేయడం. చెరువు స్థలాన్ని ప్రైవేట్ భూమిగా పేర్కొంటు రిపోర్ట్ ఇవ్వడం. ఇక చెరువు భూముల్లో నిర్మాణాలు జరుగుతున్నా చూసి కూడా పట్టించుకోకపోవడం.. ఇలా అనేక ఫిర్యాదులు ఉన్నాయి. నిజానికి ఇది మంచి చర్యే. అదే సమయంలో రోడ్డు మీద పడుతున్న వారి సంగతి కూడా ఆలోచిస్తే మరింత బాగుంటుంది.

# రంగంలోకి ఎన్డీఆర్ఎఫ్ బృందాలు

**హైదరాబాద్, సెప్టెంబర్ 2**

తెలంగాణలో భారీ వర్షాల నేపథ్యంలో ప్రాణ నష్టం లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఎన్డీఆర్ఎఫ్ బృందాలను ఆదేశించారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలంగాణలో భారీ వర్షాలు, ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాల్లో పరిస్థితిపై అమిత్ షా దృష్టికి తీసుకెళ్లారు. అలాగే ఖమ్మం జిల్లాలో 110 గ్రామాలు ముంపుకు గురవడంతోపాటు పట్టణంలోని ప్రకాశ్ నగర్ గుట్టపై 9 మంది, పాలేరు నియోజకవర్గంలోని అజ్మీరాతండ గుట్టపైన 68 మంది, బిల్డింగులపైన 42 మంది చిక్కుకున్న విషయాన్ని అమిత్ షాకు వివరించారు. వెంటనే స్పందించిన అమిత్ షా తెలంగాణకు అవసరమైన ఎన్డీఆర్ఎఫ్ బృందాలను పంపిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా చెన్నై, వైజాగ్, అసోం నుండి 3 చొప్పున మొత్తం 9 ఎన్డీఆర్ఎఫ్ బృందాలను తెలంగాణకు పంపాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. ప్రాణ నష్టం లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని ఎన్డీఆర్ఎఫ్ ను ఆదేశించారు.బండి సంజయ్ రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డితో ఫోన్ లో మాట్లాడుతూ అదనంగా ఎన్డీఆర్ఎఫ్ బృందాలను పంపిన విషయాన్ని తెలిపారు. అదే సమయంలో ఎన్డీఆర్ఎఫ్ ఉన్నతాధికారులతో మాట్లాడిన బండి సంజయ్ రాష్ట్ర అధికారులతో సమన్వయం చేసుకుంటూ సహాయక చర్యలు చేపట్టాలని సూచించారు. అట్లాగే తాను ప్రాతినిధ్యం వహిస్తున్న కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో వర్షాల పరిస్థితి, ప్రజలు పడుతున్న ఇబ్బందులతోపాటు కొనసాగుతున్న సహాయక చర్యలపైనా బండి సంజయ్ ఆరా తీశారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరిన బండి సంజయ్ బీజేపీ కార్యకర్తలు, నాయకులంతా జాగ్రత్తగా ఉంటూనే అధికారులను సమన్వయం చేసుకుంటూ సహాయక చర్యలు చేపట్టాలని కోరారు.మరోవైపు భారీవర్షాలతో వరంగల్-మహబూబాబాద్ రహదారిపై వరద పోటెత్తింది. దీంతో తోపనపల్లి దగ్గర వరదలో చిక్కుకుపోయింది ఆర్టీసీ బస్సు. ప్రయాణికుల



ఆర్తనాదాలతో స్పందించిన పోలీసులు..వారిని సురక్షితంగా ఒడ్డుకు చేర్చారు. వారిని తోపనపల్లి ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రానికి తరలించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఇల్లందు-సత్యనారాయణపురం మధ్య కల్వర్టును దాటే ప్రయత్నంలో పాషా అనే వ్యక్తి వరదలో కొట్టుకుపోయాడు. వరద ప్రవాహంలో చెట్టును పట్టుకొని ఉన్న బాధితుడిని అతికష్టంపై రక్షించారు స్థానికులు. ఖమ్మం పట్టణాన్ని భారీ వరద ముంచెత్తింది. సాయి కృష్ణనగర్‌లోని అపార్ట్‌మెంట్లలో రెండో అంతస్తువరకూ వరద నీరు చేరింది. దీంతో స్థానికులు ప్రాణాలు అరచేతుల్లో పెట్టుకొని బిక్కుబిక్కుమంటూ గడిపారు.జనగామ జిల్లా దేవరుప్పుల మండలంలోని కడవెండి వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. దీంతో గొర్రెలను మేపేందుకు తీసుకువెళ్లిన కాపరులు అందులో చిక్కుకున్నారు. దీంతో గ్రామస్తులు స్పందించి బాధితులను కాపాడారు. అయితే 150 పైగా గొర్రెలు, మేకలు వాగులో కొట్టుకుపోయాయి. తమ జీవనాధారం పోవడంతో బోరున విలపించారు బాధితులు. మహబూబాబాద్ జిల్లాలో భారీ వర్షాలు కురుస్తుండడంతో చెరువులన్నీ అలుగుపోస్తున్నాయి. శనిగపురంలో ఊర చెరువు అలుగు పారడంతో గ్రామస్తులు చేపలవేటలో మునిగి తేలుతున్నారు.పెద్దపల్లి జిల్లా నక్కల వాగులో ఓ వ్యక్తి గల్లంతయ్యాడు. కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మల్యాల-కొత్తపల్లి మధ్య ప్రవహిస్తున్న వాగులో కాల్వ శ్రీరాంపూర్ బిల్ కలెక్టర్ పవన్ గల్లంతయ్యాడు. మరో వ్యక్తిని స్థానికులు కాపాడారు. నారాయణపేట జిల్లా ఊట్కూర్ మండలంలోని పగిడిమారీ వద్ద వాగులో కొట్టుకుపోతున్న వ్యక్తిని కాపాడారు స్థానికులు. నారాయణపేట పట్టణానికి వెళ్లి తిరిగి సొంత గ్రామానికి వస్తుండగా పగిడిమారీ వాగులో చిక్కుకున్నాడు శ్రీనివాస్ రెడ్డి అనే వ్యక్తి. వాగు మధ్యలో ఉన్న ఒక చెట్టు కొమ్మను పట్టుకొని వేలాడుతున్న బాధితుడిని గుర్తించిన గ్రామస్తులు..జేసీబీ సహాయంతో తాడు వేసి సురక్షితంగా ఒడ్డుకు చేర్చారు.నిర్మల్ జిల్లా తానూరు మండలం ఝరి(బి) గ్రామంలో వరదల్లో కొట్టుకుపోతున్న ఆటోను కాపాడారు..గ్రామస్తులు. ఉధృతంగా ప్రవహిస్తున్న వాగును దాటేందుకు ప్రయత్నించడంతో ఈ ఘటన జరిగింది. స్థానికులు వెంటనే స్పందించడం నలుగురు బాధితులు సురక్షితంగా బయటపడ్డారు.

## ప్రజల హృదయాలలో అమరుడు వైఎస్సార్



ప్రొద్దుటూరు-సూర్యవాస్తవం: భౌతికంగా మన మధ్యలేని దివంగత మహా నేత వైఎస్ రాజ శేఖరరెడ్డి ప్రజల హృదయాలలో అమరుడే అని మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి అన్నారు. సోమవారం దివంగత ముఖ్య మంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతి సందర్భంగా స్థానిక మైదుకూరు రోడ్డులో గల వైయస్సార్ విగ్రహానికి ఆయన వైసీపీ శ్రేణులతో కలిసి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రవేశ పెట్టిన ఆరోగ్య శ్రీ, జలయజ్ఞం, ఫీజు రీఎంబర్స్ మెంట్ వంటి పథకాలు నేటికి ప్రజల హృదయాల్లో ఆయన చెరగని ముద్ర వేసేలా చేశాయని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ జైస్టాది శారద, మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగ రాజు, మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి, మాజీ ఆప్కాబ్ చైర్ పర్సన్ మల్లెల ఝాన్సీ రాజారాం రెడ్డి, వైసిపి పట్టణ అధ్యక్షురాలు కోనేటి సునంద, జిల్లా జెసిఎస్ కన్వీనర్ కల్లూరు నాగేంద్ర రెడ్డి, ప్రొద్దుటూరు మండల పార్టీ ప్రెసిడెంట్ మార్తల ఓబుల్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, వైసీపీ ముఖ్య నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## మనసున్న నేత డాక్టర్ వైయస్ఆర్



రైల్వేకోడూరు- సూర్యవాస్తవం : ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ ఉమ్మడి మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అభిమాన నాయకుడు, మనసున్న నేతని రైల్వేకోడూరు తాజా మాజీ ఎమ్మెల్యే శ్రీనివాసులు అన్నారు. రైల్వే కోడూరు పట్టణంలోని టోల్ గేట్ వద్ద మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం దగ్గర 15వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలతో నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి పాత్ర ఎంతో అమూల్యమైనదని ముఖ్యంగా ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజల మదిలో చిరస్థాయిగా నిలిచి ఉంటా యని అన్నారు. ప్రతి ఏటా ఆయన పుట్టినరోజు, వర్ధంతి కార్య క్రమాలను యధావిధిగా కొనసాగిస్తామనన్నారు. ఈ కార్యక్రమం లో వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి, మైనార్టీ నాయకులు ముజీబ్, కోడూరు మస్తాన్, షఫీ, వైయస్ అన్వర్ భాష, కొప్పల శంకరయ్య, మహేశ్వర్ రెడ్డి, దొంతిరెడ్డి రాజారెడ్డి, బత్తల సుబ్రహ్మణ్యం, నందాబాల, సి హెచ్ రమేష్, కరిముల్లా, భూంపల్లి నాగరాజా, ఎంపీటీసీ ఆంజనేయులు, సర్పంచులు దొమ్మరాజు సుబ్రహ్మణ్యం రాజు, ఆనాల కవితా చంగల్ రెడ్డి, దార్ల చంద్రశేఖర్, మల్లు కృష్ణారెడ్డి, రమణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

**- తెలుగుదేశం నాయకుడు సుగవాసి సుబ్రమణ్యం**



వీరబల్లి- సూర్య వాస్తవం : పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సం రక్షణకు తోడ్పడాలని రాజం పేట నియోజకవర్గ తెలుగు దేశం నాయకుడు సుగవాసి సుబ్ర మణ్యం, మండల టిడిపి నాయ కుడు తాటిగుట్ల శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని పురస్కరించుకుని స్థానిక కస్తూరిభా గురుకుల పాఠశాలలో పేద పిల్లల మధ్య భారీ కేక్ కోసి మిఠాయిలు పంచిపెట్టారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొక్కల సంరక్షణతోనే భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలి అందచేయడమే కాకుండ సకాలంలో వర్షాలు కురుస్తాయని మొక్కలు నాటే కార్య క్రమంలో ప్రజలందరు భాగస్వాములు అయ్యి వాటిని సంరక్షించా లని తెలిపారు. ప్రజా జీవితంలో నిబద్ధత ఉండే నాయకుడు, కోట్లాది మంది అభిమానులను సంపాదించుకున్న వ్యక్తి పవన్ కళ్యాణ్ అని ఆయన భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు సాధించాలని వారు ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో పద్మనాభి రెడ్డి, నాగార్జున ఆచారి,నేతి రమణ, నాగ సుబ్బయ్య, రాయ వెంకట రమణ, గుదే నాగార్జున, వెంకటేశ్, స్కూల్ కమిటి ఛైర్మన్ జగిలి ప్రసన్న, పాఠశాల స్పెషల్ ఆఫీసర్ దివ్య, సిబ్బంది, విఆర్డీఎస్ సురేంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అనాధ శరణాలయంలో అల్పాహారం పంపిణీ



ప్రొద్దుటూరు-సూర్యవాస్తవం: పద్మభూషణ్ మెగాస్టార్ పవర్ స్టార్ ఫ్రెండ్స్ సేవా సమితి ఆధ్వర్యంలో పవర్ స్టార్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా సోమ వారం విద్యార్థి అనాధ శరణాల యంలో అల్పాహారం ఏర్పాటు చేశారు. జనసేన ఫోగ్రామ్ కమిటీ జీలాన్ బాషా మాట్లాడుతూ ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని మన సారా కోరుకుంటన్నామన్నారు. ఈ కార్యక్రమంలో మెగా అభిమానులు రామా రావు, షరీఫ్ టైర్లు, చంద్రధర్, మధు, హిమమ్, బాబూరావు, రామ్ జి ప్రసాద్, రమేష్, లక్ష్మణ్ సింగ్, రాము, బాషా నాయక్, నాగరాజు, పాల్గొన్నారు.

# ప్రజల మనిషి ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

- ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్
- ప్రజాసేవకు మారుపేరు పవన్ కళ్యాణ్
- పిఎస్ మునిరత్నం



కుప్పం- సూర్య వాస్తవం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ జన్మదినోత్సవాన్ని కూటమి పార్టీ నేతలు అత్యంత వైభవంగా నిర్వహించారు. సోమవారం కుప్పం శ్రీ ప్రసన్న గంగమ్మ దేవాలయంలో పవన్ కళ్యాణ్ జన్మదినోత్స వాన్ని పురస్కరించుకొని అతిపెద్ద కేకును కట్ చేసి అభిమానులు పేదలకు పంచిపెట్టారు. జనసేన పార్టీ అధ్యక్షులు, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ పుట్టిన రోజు వేడుకలకు ఆ పార్టీ నాయకుల ఆహ్వానం మేరకు ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ కుప్పం నియోజకవర్గం ఇన్చార్జి పిఎస్ మునిరత్నంలు హాజర య్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ కూటమి జత కట్టిన తర్వాత పవన్ కళ్యాణ్‌కు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉప ముఖ్య మంత్రిగానే కాకుండా మనసున్న మనిషిగా ప్రజలు గుర్తించారని అందుకు ప్రధాన కారణం ఆయన పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత తీసుకున్న నిర్ణయాలు ప్రజల మనసులను చూరగొన్నా యన్నారు. కుప్పం నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ పిఎస్ మునిరత్నం మాట్లాడుతూ ప్రజాసేవకు మారుపేరు పవన్ కళ్యాణ్ అని కొనియాడారు. రాష్ట్ర సమన్వయ విస్తరణ కమిటీ కార్య నిర్వాహక కార్యదర్శి డాక్టర్ సురేష్ బాబు మాట్లాడుతూ కేవలం అశేష కోటి అభిమాన జనమే కాకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఉప ముఖ్యమంత్రిగా ముఖ్యమంత్రి చంద్రబాబు అత్యంత చేదోడు వాదోడుగా ఉంటూ పాలనలో పారదర్శకంగా పనిచేస్తూ నిజాయితీ కలిగిన వ్యక్తిగా జనం గుండెల్లో పవన్ కళ్యాణ్ నిలిచిపోతారని అన్నారు. అనంతరం వారు ఈ పుట్టినరోజు వేడుకలలో పాల్గొని కేక్ కట్ చేసి పేదలకు కార్యకర్తలకు పంచిపెట్టారు జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని నాలుగు మండలాల టిడిపి, జనసేన, బిజెపి పార్టీల నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొన్నారు.



# ఘనంగా ఉప ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు



చిత్తూరు- సూర్యా వాస్తవం : రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను సోమ వారం ఉదయం నుంచి సాయంత్రం వరకు చిత్తూరు నగరంలో ఘనంగా నిర్వహించారు. ఈ క్రమంలో చిత్తూరు నగరం లక్ష్మీనగర్ కాలనీలోని జనసేన పార్టీ కార్యాలయంలో డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న జనసేన సీనియర్ నాయకులు జేఎంసి శివకుమార్, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ జనసేన పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం భారీగా కేక్ కట్ చేసి జనసేన, టిడిపి శ్రేణులతో పాటు పవన్ కళ్యాణ్ అభిమానులకు పంచిపెట్టారు. రక్తదాన శిబిరాన్ని నిర్వ హించడంతో పాటు కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. అనంతరం ఎమ్మెల్యే జెఎంసి శివకుమార్, ఎమ్మెల్యే జగన్మోహన్ మాట్లా డుతూ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటున్నార న్నారు. ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండి, రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపించాలని ఆకాంక్షించారు. జనసైనికులందరూ పవన్ కళ్యాణ్ మాటకు కట్టుబడి ఉంటూ, ఆయన వెంట నడుస్తామన్నారు. అనంతరం బలిజ సంఘం ఆధ్వర్యంలో స్థానిక గాంధీ సర్కిల్ వద్ద కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. అదే విధంగా పేదలకు అన్నదానం చేశారు. కాగా ఈ కార్యక్రమంలో చిత్తూరు నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, జనసేన పార్టీ రాయలసీమ జోనల్ కో - ఆర్డినేటర్ కే పుష్ప, జనసేన పార్టీ సీనియర్ నాయకులు ఆరని కవిత, వెంకటేష్, దేవినేని యశ్వంత్, సంతోష్, రఘు, చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్ పూర్ణచంద్రరావు, జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు కాజూరు బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జనసేనాని పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు



ప్రొద్దుటూరు-సూర్య వాస్తవం: సినీ నటుడు, రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి, జనసేనాని కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భం గా సోమవారం స్థానిక బాలాజీ నగర్‌లోని నర్మదా పాఠశాల ప్రాంగణం నందు జనసేన నాయకులు కార్యకర్తల ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి మొక్కలను నాటి ప్రతి ఒక్కరు వృక్ష ప్రొద్దుటూరులో భాగం కావాలని పిలుపునిచ్చారు. మొక్కలను నాటిన అనంతరం కేక్ కట్ చేసి జనసేన నాయకులు కార్య కర్తలను అభినందించారు. ఈ కార్యక్రమంలో పురపాలక కమి షనరు రఘునాథరెడ్డి, జనసేన నాయకులు సుంకర మురళి, రామారావు, మధు చిరు రాయల్, టిడిపి నాయకులు బాదు బోయిన సుబ్బారావు, మహమ్మద్ (జిన్నరోడ్డు బ్రదర్స్), వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డికి నివాళులర్పించిన వైసీపీ నాయకులు



దువ్వూరు-సూర్య వాస్తవం : దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతి పురస్కరిం చుకుని ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించిన వైసీపీ నాయకులు దువ్వూరు ఎంపీపీ కానాల జయచంద్రరెడ్డి, వైకాపా కన్వీనర్ చిరాకి మహబూబ్ బాషా తదితరులు కలసి నివాళులర్పిం చారు. సోమవారం మండల కేంద్రమైన దువ్వూరులోని సెంటర్లో వెలసిన వైఎస్సార్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. సందర్భంగా ఎంపీపీ జయ చంద్రారెడ్డి, వైకాపా కన్వీనర్ చిరాకి మహబూబ్ బాషాలు మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి రైతులకు ఎంతో మేలు చేశారని, ఆయన ముఖ్య మంత్రి కాగానే మొదటి సంతకం ఉచిత కరెంటు మీదనే అని అన్నారు. ఉచిత కరెంటు వల్ల రైతులు లబ్ధి పొందారున్నారు. ఆరోగ్యశ్రీ ప్రవేశపెట్టి పేద బడుగు బలహీన వర్గాల వారికి ఉచిత వైద్యం అందించిన ఘనత వైఎస్ రాజశేఖర్ రెడ్డికి దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దండు చేన్నరాయుడు, ఉపసర్పంచ్ కొట్టే మురళి, వైకాపా నాయకులు మారెళ్ళ రాజశేఖర్ రెడ్డి, చిరిపిరెడ్డి నరసింహారెడ్డి, రాఘవేంద్ర, తదితర వైకాపా నాయకులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై కులమతాలకు అతీతంగా పోరాడతాం



ప్రొద్దుటూరు-సూర్య వాస్తవం: ప్రజా సమస్యలపై కులాలకు మతాలకు అతీతంగా పోరాడతామని సద్భావన సేవా సంఘం నూతన అధ్యక్ష, కార్యదర్శులు అల్లాబకాష్, లక్ష్మిరెడ్డి తెలిపారు. సోమవారం స్థానిక పెన్నా నగర్ వీధిలో సద్భావన సేవా సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. కమిటీ గౌరవ అధ్యక్షులుగా పుల్లారెడ్డి, అధ్యక్షుడుగా అల్లాబకాష్, ఉపాధ్యక్షులు, హరినారా యణ, మొగలి చంద్ర, కార్యదర్శిగా ఏ లక్ష్మిరెడ్డి, సహాయ కార్య దర్శులుగా గౌస్ మొహిదిన్, పెద్దన్న, ట్రెజరర్‌గా టప్పా మహబూబ్ షరీఫ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ పట్టణంలో ప్రజా సమస్యల పై కులాలకు మతాలకు అతీతంగా పనిచేస్తూ వారి సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ దేశ, రాష్ట్ర పరిస్థితుల పై స్పందిస్తూ శాంతి భద్రతల కోసం స్త్రీలపై జరిగే అత్యాచారాలు మాన భంగాలు విద్యార్థులపై జరిగే హత్యలను మహిళలపై అత్యాచారాలకు కారణమైన మద్యపానం డ్రగ్స్ గంజాయి అశ్లీల వెబ్సైట్లను నిషేదించాలని ఖండిస్తూ స్త్రీలకు గౌరవంగా జీవించే హక్కును ప్రసాదించాలని ప్రభుత్వాలతో మమేకమై కఠిన చట్టాలు తెచ్చి అమలు కోసం కృషి చేస్తామని వివరించారు.

# వరద అంచనాలో ప్రభుత్వ వైఫల్యం

**- నిరాశ్రయులను ప్రభుత్వం తక్షణం ఆదుకోవాలి**

**- మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి డిమాండ్**

**- కష్టకాలంలో బాధితులకు అందరూ అండగా ఉండాలని పిలుపు**




**అనంతపురంక్రైం - సూర్యవాస్తవం:** వాతావరణ శాఖ ముందస్తు హెచ్చరికలు జారీ చేసినా వరద అంచనా వేయడంలో రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం చెందిందని వైసీపీ సీనియర్ నేత, అనంతపురం మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి అన్నారు. ఫలితంగానే విజయవాడ అతలాకుతలం అయ్యిందన్నారు. సోమవారం వైసీపీ జిల్లా కార్యాలయం వద్ద ఆయన మీడియాతో మాట్లాడారు. కష్టకాలంలో ప్రతి ఒక్కరూ వరద బాధితులను ఆదుకోవాల్సిన అవసరం ఉందన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీగా తమ పార్టీ నాయకులంతా సహాయక చర్యలు పాల్గొంటున్నారని చెప్పారు. కూటమి ప్రభుత్వం వరదలను అంచనా వేయలేకపోయిందని, వారి వైఫల్యాన్ని కప్పిపుచ్చుకోవడానికి పూడిక తీయలేదనో.. మట్టి తీయలేదనో సాకు చెబుతున్నారని మండిపడ్డారు. చంద్రబాబు సీఎం స్థానంలో ఉండి ప్రతిపక్ష పార్టీలపై విమర్శలు చేయడం సిగ్గుచేటన్నారు. విజయవాడలో దాదాపు లక్ష మంది నిరాశ్రయలు అయ్యారని, అన్నపానీయాలు లేక ఇబ్బంది పడుతున్న ప్రజలను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

# సుజాతమ్మకు నివాళులర్పించిన గుమ్మనూరు జయరాం



**గుత్తి- సూర్య వాస్తవం :** గుత్తి తెలుగుదేశం పార్టీ మాజీ ఎంపీటీసీ కీ.శే. చక్రపాణి బావమరిది అయిన తెలుగుదేశం పార్టీ నాయకులు, గుత్తి చెరువు మాజీ ఆయకట్టు చైర్మన్, మాజీ కమ్మ సంఘం అధ్యక్షులు, అయిన నల్లాని కేశవ నాయుడు సతీమణి ఎన్ సుజాతమ్మ మరణించారు. ఈ విషయం తెలుసుకున్న గుంతకల్లు శాసన సభ్యులు గుమ్మ నూరు జయరాం ఆయన సోదరుడు గుత్తి ఇంచార్జ్ గుమ్మ నూరు నారాయణ, కేశవ నాయుడు వారి ఇంటికి వెళ్ళి వారి భార్య భౌతిక కాయనికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి కేశవ నాయుడును పరామర్శించారు. ఈ కార్యక్రమంలో గుత్తి టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు పాల్గొని నివాళులు అర్పించారు.

# జిల్లా పోలీసు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 132 వినతులు



**అనంతపురంక్రైం-సూర్యవాస్తవం:** అనంతపురం జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నాడు నిర్వహించిన "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" ( పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రస్సల్ సిస్టం ) కు ప్రజల నుండీ132 ఫిర్యాదులు వచ్చాయి. జిల్లా ఎస్పీ పి.జగదీష్ ప్రజల నుండీ పిటీషన్లు



స్వీకరించారు. ప్రజల సమస్యలను త్వరితగతిన నాణ్యతగా పరిష్కారం చూపాలనే రాష్ట్ర ప్రభుత్వం సంకల్పం మేరకు స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో ఈ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా నలమూలల నుండీ విచ్చేసిన ప్రజలు స్వేచ్ఛగా పిటీషన్లు అందజేశారు. ఎస్పీ పిటీషనర్లతో ముఖాముఖి మాట్లాడారు. లోతుగా వారి సమస్యలను విని అక్కడికక్కడే సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ చేసి సదరు ఫిర్యాదులపై చట్టపరంగా చర్యలు తీసుకునేలా ఆదేశాలు జారీ చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. భార్యాభర్తల గొడవలు, కుటుంబ సమస్యలు, రస్తా వివాదాలు, తదితర అంశాలపై ఫిర్యాదులు అందాయి. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు అదనపు ఎస్పీ డి.వి.రమణమూర్తి ప్రజల నుండీ పిటీషన్లు స్వీకరించారు.

# పారిశుధ్య చర్యలు చేపట్టిన జన సైనికులు

**- ఘనంగా జనసేన అధినేత పవన్ జన్మదిన వేడుకలు**





**నార్పల- సూర్య వాస్తవం:** మండల జనసేన పార్టీ ఆధ్వర్యంలో జనసేన అధినేత ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ 56వ జన్మదిన వేడుక పురస్కరించుకొని మండల జనసైనికులు నార్పలలోని పలు వీధులలో పారిశుధ్య చర్యలు చేపట్టి జనసేనా అధ్యక్షులు పవన్ కళ్యాణ్ జన్మదినం ఘనం గా నిర్వహించారు. సోమవారం మండల కన్వీనర్ గంజి కుంట రామకృష్ణ మాట్లాడుతూ ప్రకృతి ప్రేమికుడు, పర్యా వరణ పరిరక్షకుడు, జనహృదయ నేత పవన్ కళ్యాణ్ ఆశ యాల కోసం పని చేయడం ఎంతో సంతోషాన్ని కలిగిస్తోంద న్నారు. వేడుకల్లో భాగంగా అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాను సారం పర్యా వరణా నికి హాని కలిగించే విధంగా కాకుండా పర్యావరణాన్ని పరిరక్షించే పచ్చదనం పారిశుధ్యం కార్య క్రమాన్ని చేపట్టామన్నారు. స్థానిక ఉద్దీబావి చేను వీధిలో వర్షపు నీరు, మురుగునీరు నిల్వ ఉన్న ప్రదేశాల్లో సీజనల్ వ్యాధులకు కారణమవుతున్న దోమల నివారణ కోసం బ్లీచింగ్ పౌడర్ చల్లిచామన్నారు. ఆయిల్ బాల్స్, ఆయిల్ స్ప్రే మురికి కాలవ పరిసరాల్లో చేశామన్నారు. అదేవిధంగా జనసేన మైనారిటీ నాయకులు రహం తుల్లా సహకారంతో బేల్దారు కాలనీలోని రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెత్తాచెదారాన్ని తొల గించి ఏపుగా పెరిగిన ముళ్ళపోదలను తొలగించారు. అపరి శుభ్రంగా ఉండి క్రిమి కీటకాలకు ఆవాసంగా ఉన్న ముళ్ళ పోదలను తొలగించడంతో కాలనీవాసులు జనసేన పార్టీ నాయకుల పట్ల సంతోషం వ్యక్తం చేశారు.అనంతరం కేక్ కట్ చేసి జనసేనా అధినేత పవన్ కళ్యాన్‌కు శుభాకాంక్షలు తెలుపుతూ సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల జనసేన నాయకులు తుపాకుల భాస్కర్, షేక్ రహంతుల్లా, పొన్న తోటరామయ్య, అశ్వర్థ రెడ్డి, వినోదం నారాయణస్వామి,నాగరాజు, రామ్మోహన్, గంగాధర్, బొట్టు పుల్లయ్య, సుభాహం, సోమనాథ్, లోకేష్, గిరీష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ, ప్రకృతి ప్రేమికుడు పవన్ కళ్యాణ్

**- రాష్ట్రంలో 29 శాతం ఉన్న అటవీ విస్తీర్ణాన్ని 50శాతానికి పెంచుదాం**

**- కేంద్రీయ ఔషధ గిడ్డంగి కార్యాలయ ఆవరణంలో మొక్కలు నాటిన పెండ్యాల శ్రీలత**





**నార్పల- సూర్యవాస్తవం:** జనసేన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా జనసేన పార్టీ శ్రేణులు క్లీన్5 ఆంధ్ర గ్రీన్ ఆంధ్ర అనే వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా సోమవారం అనంతపురంలోని జనసేన పార్టీ రాయలసీమ రీజినల్ మహిళా కో ఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత అనంతపురం అర్బన్ నియోజకవర్గంలోని ఆంధ్రప్రదేశ్ కేంద్రీయ ఔషధ గిడ్డంగి కార్యాలయ ఆవరణంలో ఆ కార్యాలయ సిబ్బంది జనసేన పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కటింగ్ చేసి పలురకాల మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పవన్ కళ్యాణ్‌కి పర్యావరణం అంటే ఎంతో మక్కువ అని అందులో భాగంగానే జనసేన పార్టీ మూల సిద్ధాంతాలలో పర్యావరణాన్ని పరిరక్షించాలని చెప్పారన్నారు. అందుకు అనుగు ణంగానే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పర్యావరణాన్ని పరిరక్షించాలని పర్యావరణ అటవీ శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించి 29శాతం ఉన్న అడవుల విస్తీర్ణాన్ని 50 శాతానికి పెంచాలని లక్ష్యంగా పెట్టుకొని పని చేస్తున్నారన్నారు. అందులో భాగంగానే ఆయన స్ఫూర్తితోనే తాము కూడా క్లీన్ ఆంధ్ర గ్రీన్ ఆంధ్ర అనే కార్యక్రమం ద్వారా మొక్కలు నాటి వాటిని పరిరక్షించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వీర మహిళలు జనసేన నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటిన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం



**పామిడి- సూర్య వాస్తవం:** సోమవారం నాడు జనసేనా రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి అయిన కొణిదల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా గుంతకల్లు నియోజకవర్గం శాసన సభ్యులు గుమ్మ నూరు జయరాం ఆయన సోదరుడు గుమ్మ నూరు నారాయణ స్వామి గుంత కల్లు పట్టణం 26వ వార్డులో ఏర్పాటు చేసిన మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొని పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా మొక్కలు నాటడం ఎంతో సంతోషకరం అని ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణ కాలుష్యం తగ్గించాలని ఈ సందర్భంగా తెలిపారు. అనంతరం టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తల మరియు పవన్ కళ్యాణ్ అభిమానుల మధ్యన కేక్ కు కట్ చేసి పవన్ కళ్యాణ్ హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు పట్టణ మండల టిడిపి జనసేన బిజెపి ముఖ్య నాయకులు, కార్యకర్తలు పవన్ కళ్యాణ్ అభిమానులు అందరూ పాల్గొన్నారు.

# మరపురాని మహానేతకు ఘన నివాళి

**పామిడి- సూర్య వాస్తవం:** గుంతకల్ నియోజకవర్గం పామిడి మండలంలో తన పంటకు మా ముఖ్యమంత్రి ఉన్నాడనే భరోసా రైతుకు, తమ వైద్యానికి మా ముఖ్యమంత్రి ఉన్నాడనే భరోసా రోగికి, మా పిల్లల చదువుకు మా ముఖ్యమంత్రి ఉన్నాడనే భరోసా తల్లితండ్రు లకూ, తలెత్తుకుని నడిచే సాధికారత మహిళలకూ, శేష జీవితానికి దిగుల్లేదనే భరోసా వృద్ధులకూ కల్పించిన గొప్ప మహనీయుడు. డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి. జలయజ్ఞంతో బీడుభూములను సస్యశ్యామలం చేశారు. ఆరోగ్యశ్రీ, ఉచిత విద్యుత్ పథకాలతో దేశానికే ఆదర్శంగా నిలిచారు. రెండవ హరిత విప్లవాన్ని కళగన్నారు. అభివృద్ధి, సంక్షేమం తన రెండు కళ్లుగా పాలన సాగించారు వైఎస్ఆర్. అలాంటి జననేత 15వ వర్ధంతి సందర్భంగా వారిని స్మరిస్తూ, వారికి ఘన నివాళులు అర్పిస్తూ, పామిడి వైసీపీ నాయకులు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్. చెన్నకేశవరెడ్డి. పాల్యం నారాయణరెడ్డి. జోజోడే కుమార్, సూరి, వైసీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఉచిత గుండె వైద్య శిబిరం



**పామిడి- సూర్య వాస్తవం:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొనిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా అనంతపురం జిల్లా పామిడి మండలం 4 వార్డ్ నందు ఉచిత గుండె వైద్య శిబిరం ఈ వైద్య శిబిరంలో పదుల సంఖ్యలో పామిడి చుట్టుపక్కల ప్రజలు గుండె వైద్య శిబిరానికి వినియో గించుకున్నందుకు చాలా సంతోషిస్తున్నామని అన్నారు. మార్క్ సూపర్ స్పెషాలిటీ గుండె ఆసుపత్రి వారు దాదాపుగా 120 మందికి చికిత్స చేయగా దాంట్లో 20 మందికి గుండెపోటు వచ్చే లక్షణాలు ఉన్నందువలన ఉచిత స్టంట్ అండ్ బైపాస్ సర్జరీ గల చికిత్సకు ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా ఉచితంగా చేపడతారని మార్క్ హాస్పిటల్ తెలియ జేశారు. ముఖ్య అతిథులుగా టిడిపి నాయకులు.ఆర్ ఆర్ రమేష్ కత్రిమల ప్రభాకర్ బొల్లు శ్రీనివాస్ రెడ్డి ముసిల్ రెడ్డి జింకల సంజీవ ఎలక్ట్రికల్ ఏ ఈ మధుసూదన్ పామిడి గవర్నమెంట్ హాస్పిటల్ డాక్టర్ శివ కార్తీక్ రెడ్డి వాసగిరి మణికంఠ టిడిపి నాయకులు బొమ్మ మోహన్ జనసేన నియో జకవర్గం సమన్వయకర్త ప్రజా ఉద్యమ నేత సాకే గోవిందు విచ్చేసి ఈ ప్రోగ్రాం విజయవంతం చేసి రోగులకు మంచి అరుదైన వైద్యం అనంతపురంలోని దొరుకుతుందని సూచించారు. డాక్టర్ నాగరాజ్, మేనేజర్ విష్ణు వర్ధన్ రెడ్డి, మేనేజర్ బాబురావు, నరేష్ మహేష్, భాగ్య, దర్శిని, అమరావతి, నక్కల రామాంజ నేయులు, నాగేంద్ర, సురేష్, ప్రతాప్, మురళి, నవీన్, నాగ రాజు, శివ, నరేష్ రవితేజ, లోక, జనసేనా నాయకులు మున గాల అనిల్, సూర్యనారాయణ, శేక్షావాలి, వడ్డే రాము, తదితరులున్నారు.

# పూడికతీత పనులను పర్యవేక్షించిన ఎమ్మెల్యే నంద్యాల

**ప్రొద్దుటూరు-సూర్యవాస్తవం:** పట్టణ పరిధిలోని ప్రధాన మురికి కాలువల యందు జరుగుతున్న పూడికతీసివేత పనులను సోమవారం పురపాలక అధికారులతో కలసి ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి పర్యవేక్షించారు. పట్టణంలో



కొత్తపల్లె ఛానెల్, దొరసానిపల్లె ఛానెల్ వాటిలో కూడా త్వరతరగతిన పూడిక తీసి వేత పనులను ప్రారంభించాలని ఆయన అధికారులను ఆదేశిం చారు. ఈ కార్యక్రమంలో పురపాలక కమిషనరు రఘు నాధరెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ నూర్ బాషా, గోవిందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వైయస్సార్ సమాధికి నివాళులర్పించిన రెడ్యం



మైదుకూరు - సూర్యవాస్తవం: దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి పదవ వర్ధంతి సందర్భంగా విడుపుల పాయలోని వైయస్సార్ సమాధి వద్ద సోమవారం ఉదయం వైసిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రజా ప్రతినిధులు వైసిపి అగ్ర నేతలతో కలిసి ఘన నివాళులు అర్పించిన వైసీపీ రాష్ట్ర నేత ఏపీఎస్ఆర్టీసీ జోనల్ ఛైర్మన్ రెడ్యం వెంకటసుబ్బారెడ్డి వైసీపీ నేత కేసి కెనాల్ ప్రాజెక్టు వైస్ చైర్మన్ రెడ్యం చంద్ర శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం మైదుకూరులోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి మాజీ శాసనసభ్యులు శెట్టిపల్లి రఘురాం రెడ్డి,రెడ్యం సోదరులతో కలిసి పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైయస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించడం నిజమైన నివాళి కాదని వైయస్ జగన్మోహన్ రెడ్డి తిరిగి ముఖ్యమంత్రిగా చేయడం, వైసిపి నేత నేతలు, కార్యకర్తలు ప్రజలకు జరిగిన అక్రమాలు అన్యాయాలపై పోరాటం చేయడమే ఘన నివాళి అని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో వైసిపి రెడ్యం సోదరులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉప ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు

### - మొక్కలు నాటిన జనసేన నాయకులు



మైదుకూరు - సూర్యవాస్తవం: జనసేన అధ్యక్షులు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా ఘనంగా వేడుకలు నిర్వహించారు. మైదుకూరు మండలం వని పెంట టౌన్ చెక్ పోస్ట్ పక్కల గల గురుకుల పాఠశాలలో జనసేన పార్టీ నియోజకవర్గ తొలి కార్యకర్త సీనియర్ నాయ కులు గోశెట్టి చిలుంగారి కృష్ణమూర్తి ఆధ్వర్యంలో నాయకులు, 500 మంది విద్యార్థినుల నడుమ అట్టహాసంగా జన్మదిన వేడు కలు జరిగాయి. కార్యక్రమానికి అతిధులుగా జనసేన నాయ కులు విశ్రాంత కల్నల్ కందనూరు గోపి, దువ్వూరు మండలం నాయకులు పాశం బ్రదర్స్ లక్ష్మీ నరసయ్య, రామ్మోహన్, పాల్గొన్నారు. కార్యక్రమంలో జనసేన నాయకుడు కృష్ణమూర్తి విద్యార్థినులకు మొక్కలు అందజేసి వాటిని నాటి సంరక్షించే భాద్యతను పిల్లలకు అప్పగిస్తూ వారి చేత ప్రమాణం చేయించారు. చేపట్టిన కార్యక్రమాలు.మొక్కలు నాటించడం. మొక్కల సంరక్షణపై పిల్లలతో ప్రమాణం చేపించడం. కేక్ కట్టింగ్ నా సేన కోసం నా వంతులో భాగంగా జనసేన నాయకుల తరఫున పార్టీకి విరాళం పంపించారు. కార్యక్రమంలో నాయకులు రామ గోవిందు, కర్రే పుల్లయ్య, విశ్వేశ్వరయ్య, దుర్గ ప్రసాద్, దండు శ్రవణ్, తేజ, సురేంద్ర,తేజ, తరుణ్, తులసిరామ్,పాల్గొన్నారు.దువ్వూరు మండల జనసేన నాయకులు రమణ, ప్రసాద్ రెడ్డి, శేఖర్, ఆర్మీ సుబ్బారాయుడు తదితరులు పాల్గొన్నారు.

## వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతిన అన్నదానం



మైదుకూరు - సూర్యవాస్తవం:

దివంగత ముఖ్యమంత్రి మహానేత వైఎస్సార్ 15వ వర్ధంతి సందర్భంగా వైస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి "రాచమల్లు రవిశంకర్ రెడ్డి" ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. మైదుకూరు నియోజకవర్గంలోని ఖాజీపేట మండలం భూమాయపల్లిలో "అమ్మ శరణాలయం"లో దివంగత ముఖ్యమంత్రి మహానేత వైఎస్సార్ 15వ వర్ధంతి సందర్భంగా వృద్ధులకు రుచికరమైన అల్పాహారం ఏర్పాటు చేశారు. మైదుకూరు నియోజక వర్గంలోని చాపాడు మండలం పల్లవోలు శ్రీశ్రీశ్రీ భగవాన్ కాశినాయన వృద్ధాశ్రమం నందు దివంగత ముఖ్యమంత్రి మహానేత వైఎస్సార్ 15వ వర్ధంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని రాజన్నకి ఘనంగా నివాళ్లు అర్పించారు.

### రైతులకు బాంధవుడు.. సంక్షేమ రథసారథి

# రాజన్న కీర్తి అజరామరం..

- ప్రజల్లో సుస్థిర స్థానం ఏర్పరచుకున్న రాజశేఖర్ రెడ్డి
- రాజశేఖర్ రెడ్డి కాంగ్రెస్ వాది, కారణజన్ముడు....
- డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి



వేంపల్లె - సూర్యవాస్తవం: సెప్టెంబర్ 2న స్వర్గీయ వైఎస్ రాజ శేఖర్ రెడ్డి 15వ వర్ధంతి సందర్భంగా తులసీ రెడ్డి మాట్లా డుతూ.... రాజశేఖర్ రెడ్డి చరితార్థుడు, చరిత్రకారుడు, కారణ జన్ముడన్నారు. రైతు పక్షపాతి.వ్యవసాయం దండుగ కారాదు, పండుగ కావాలని ఆశించాడు అని అందుకే ఉచిత విద్యుత్, వ్యవసాయ రుణాల మాఫీ, విద్యుత్ బకాయిల మాఫీ, పంటల బీమా, ఇన్పుట్ సబ్సిడీ తదితర పథకాలు అమలు చేశాడన్నారు. అపర భగీరథుడు. తెలుగు గంగ,గాలేరు నగరి,హంద్రీ నీవా, వెలుగొండ, పోతిరెడ్డిపాడు, వెలిగల్లు తదితర సాగునీటి ప్రాజెక్టుల లో సింహభాగం పూర్తి చేసారనీ తెలిపారు. మహిళా పక్షపాతి. డ్వాక్రా మహిళా సంఘాలకు పావలా వడ్డీ పథకాన్ని, అభయహస్తం పథకాన్ని అమలు చేశాడనీ పేదల పక్షపాతి.అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇచ్చాడు. అర్హులందరికీ ఫించన్లు ఇచ్చా డనీ గుర్తుచేశారు. విద్యార్థుల పక్షపాతి.ఫీజ్ రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ పథకాలను అమలు చేశాడని ఆరోగ్యశ్రీ,108 పథకాల వల్ల కొన్ని లక్షల మంది పునర్జన్మ పొందారన్నారు.

**ఆధునిక కడప జిల్లా నిర్మాత**

రిమ్స్ వైద్య కళాశాల,ఆసుపత్రి,డెంటల్ కాలేజ్,నర్సింగ్ కళాశాల, స్పోర్ట్స్ స్కూల్, క్రికెట్ స్టేడియం, సెంట్రల్ స్కూల్, విమానాశ్రయం ఆధునికీకరణ, యోగి వేమన విశ్వవిద్యాలయం, సింగపూర్ టౌన్షిప్, బుగ్గవంక సుందరీకరణ, బ్రహ్మసాగర్ రిజర్వాయర్, గండికోట రిజర్వాయర్ వీటివలన కడప జిల్లా రూపురేఖలే మారి పోయాయనీ పులివెందుల ప్రగతి ప్రదాతనీ కోనియాడారు. జే ఎన్ టియు, భూగర్భ డ్రైనేజీ,ఔటర్ రింగు రోడ్డు, శిల్పారామం, అంత ర్జాతీయ పశుపరిశోధనా కేంద్రం, ట్రిపుల్ ఐటి, పైడి పాలెం రిజర్వాయర్, ప్రతి గ్రా మంలో సిమెంట్ రోడ్లు వీటితో పులి వెందుల నియోజకవర్గం రూపు రేఖలు మారిపోయాయనీ తెలియజేశారు.

**అసలుసిసలు కాంగ్రెస్ వాది..**

కాంగ్రెస్ పార్టీ తరఫున 6సార్లు పులివెందుల ఎంఎల్ఏ గా,4 సార్లు కడప ఎంపీ గా ఎన్నికయ్యాడు.ముగ్గురు కాంగ్రెస్ ముఖ్యమంత్రుల మంత్రివర్గంలో మంత్రిగా,ఒక సారి సీఎల్పీ లీడర్ గా,2 సార్లు పీసీ సీ అధ్యక్షులుగా,2 సార్లు ముఖ్య మంత్రి అయ్యారు...

**చివరి ఆశయం**

రాహుల్ గాంధీని ప్రధానిని చేయడం స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి ఆశయమని ఆయన ఆశయ సాధనకోసం అంకితం,పునరంకితం అవుదాం అని చెప్పారు.

## 'మూల -జింకా సుబ్రహ్మణ్యంకు జానపద పురస్కారం



మైదుకూరు- సూర్యవాస్తవం: జానపద సాహిత్య పరిషత్ హైదరా బాద్ వారు సోమవారం ఉదయం 10 గంటలకు హైదరాబాద్ కూకట్ పల్లి కృష్ణ సింధూరి సంకల్ప లలిత కళా నిలయం లో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర పూర్వ ముఖ్య సలహాదారులు డాక్టర్ కె.వి.రమణాచారి చేతుల మీదుగా వైయస్సార్ జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి 'జానపద సాహిత్య పురస్కారాన్ని' స్వీకరించారు.

ఈ సందర్భంగా వైయస్సార్ జిల్లా రచ యితల సంఘం ప్రధాన కార్యదర్శి జింకా సుబ్రమణ్యం అభినందనలు తెలియజేశారు. మల్లికార్జున రెడ్డి గత పాతిక సంవత్సరాలుగా సాహిత్య, కళా రంగాల్లో చేసిన సేవలకు గుర్తింపుగా ఈ పురస్కారం లభించడం చాలా సంతోషమని, భవిష్యత్తులో ఆయనకు ఇలాంటివి మరెన్నో పురస్కారాలు లభించాలని ఆశిస్తున్నామని తెలియజేస్తూ వైయస్సార్ జిల్లా రచయితల సంఘం గౌరవాధ్యక్షులు షేక్ హుస్సేన్ సత్యాగ్ని, గౌరవ సలహాదారులు డాక్టర్ నరాల రామారెడ్డి, డాక్టర్ పి.సంజీవమ్మ,అలపర్తి పిచ్చయ్య చౌదరి, షేక్ అబ్దుల్ సత్తార్ ఫైజీ ఉపాధ్యక్షులు విద్వాన్ గానుగ పెంట హనుమంత రావు, డాక్టర్ చింతకుంట శివారెడ్డి, కోశాధికారి డాక్టర్ కొప్పోలు రెడ్డి శేఖర్ రెడ్డి, కార్యదర్శి డాక్టర్ భూతపురి గోపాలకృష్ణ శాస్త్రి, సంయుక్త కార్యదర్శులు భూమిరెడ్డి స్వరూపారాణి, షేక్ షబ్బీర్ హుస్సేన్, కార్యవర్గ సభ్యులు డాక్టర్ జి వెంకట సాయి ప్రసాద్, డాక్టర్ అనుగూరు చంద్రశేఖర రెడ్డి, డాక్టర్ వెల్లాల వెంకటేశ్వరా చారి, డాక్టర్ పెద్దిరెడ్డి నీలవేణి, డాక్టర్ పాలెం వేణుగోపాల్, డాక్టర్ సిద్ధ మూర్తి రాజగోపాల్ రెడ్డి, డాక్టర్ తవ్వా వెంకటయ్య, డాక్టర్ పొదిలి నాగరాజు, డాక్టర్ కోడూరు స్వతంత్ర బాబులు మల్లికార్జున రెడ్డికి శుభా కాంక్షలు అందజేశారు.



## సమాజ శ్రేయస్సే పవన్ కళ్యాణ్ ధ్యేయం : ముక్కా



రైల్వే కోడూరు -సూర్యవాస్తవం: సమాజంలోని మానవజాతికి ఏదో ఒక రూపంలో సహాయం చేయాలని తలంపున్న ముఖ్యుల్లో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అని రైల్వే కోడూరు టిడిపి ఇన్చార్జి ముక్కా రూపానంద రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని రాజ్ కన్వెన్షన్ హాల్ నందు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ముక్కరూపానంద రెడ్డి, వరలక్ష్మి, ఎమ్మెల్యే అరవ శ్రీధర్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో ఉన్నత సేవలతో పనిచేయాలని తపనున్న ఏకైక నాయకులు పవన్ కళ్యాణ్ అని ఆయన అన్నారు. కృషి పట్టుదల ఆత్మ స్థైర్యంతో రాజకీయాలను స్థాపించి పార్టీ పెట్టిన అనతి కాలంలోనే అన్ని చోట్ల తమ అభ్యర్థులను గెలిపించు కొని ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడుకు నమ్మిన నాయకుడిగా ఎదిగారని ఆయన పేర్కొన్నారు. అభిమానుల్లో పవన్ కళ్యాణ్ రాష్ట్రంలో ఏ ప్రాంతానికి వెళ్లిన పవన్ కళ్యాణ్ పై ప్రత్యేక అభిమానాన్ని చూరకుంటున్నారని ఆయన అన్నారు. పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం తపిస్తున్న ముఖ్యుల్లో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఒకరని నిజాయితీ రాజకీయాలకు నిలువుటద్దం పవన్ కళ్యాణ్ అని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా నియోజకవర్గంలో పవన్ కళ్యాణ్ పట్ల అభిమానులు చురుకైన అభిమానాన్ని పవన్ కళ్యాణ్ పొందారని ఆయన మరెన్నో జన్మదినోత్సవ కార్యక్రమాలను జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు.అలాగే ఎమ్మెల్యే అరవ శ్రీధర్ మాట్లాడుతూ తనకు రాజకీయ భవిష్యత్తును ఏర్పాటు చేసింది మొదటిగా ముక్కా రూపానంద రెడ్డి అని, అదే కోవలో రాజకీయాలతో రాష్ట్రాన్ని పరిచయం చేసిన ఏకైక నాయకులు జనసేనాని పవన్‌కళ్యాణ్ అన్నారు.

## పవన్ కళ్యాణ్ జన్మదినాన బైక్ ర్యాలీ



ప్రొద్దుటూరు-సూర్య వాస్తవం:

నవ్యాంధ్ర ప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదేల పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా సోమవారం జనసేన ప్రోగ్రామ్ కమిటీ సభ్యులు షేక్ జిలాన్ బాషా ఆధ్వర్యంలో పట్టణంలోని డీమార్ట్ దగ్గర నుండీ శివాలయం సెంటర్ వరకు ప్రొద్దుటూరు జన సైనికులు. బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు జన సైనికులు పాల్గొన్నారు.

# బాధ్యతతో అర్జీదారుల సమస్యను పరిష్కరించండి

**- ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందిన అర్జీలపై ప్రతి వారం సమీక్ష - జిల్లా అధికారులు అర్జీల పరిష్కారానికి క్షేత్ర స్థాయి అధికారులతో సమన్వయం చేసుకుని త్వరితగతిన పరిష్కరించండి : జిల్లా కలెక్టర్**



**చిత్తూరు– సూర్యా వాస్తవం :** ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందిన అర్జీలపై ప్రతి సమీక్షించడం జరుగుతుందని, అధికారులు బాధ్యతతో వ్యవహ రించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో భాగంగా జిల్లా సచివాలయంలోని నూతన గ్రీవెన్స్ హాల్ నందు జిల్లా కలెక్టర్, జిల్లా జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరి, డిఆర్ఓ బి.పుల్లయ్య , డ్వామా పీడీ ఎన్. రాజశేఖర్ ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుండి అందే ప్రతి అర్జీని త్వరితగతిన పరిష్కరించాలని, అర్జీల పరిష్కారంలో క్షేత్ర స్థాయిలో అధికారులు సిబ్బందితో సమ న్వయం చేసుకుని అర్థవంతమైన సమాధానాలు ఇవ్వాల న్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందిన అర్జీల పరిష్కార ప్రగతిని ప్రతి వారం సమీక్షించడం జరుగుతుందని, అర్జీలు రీ ఓపెన్ అయినట్లైతే వాటికి గల కారణాలను వివరించాల్సి ఉంటుందన్నారు. మొత్తం: 209అర్జీలు

**ఇందులో శాఖల వారీగా అర్జీల వివరాలు :** రెవెన్యూ శాఖకు సంబంధించి 189, అగ్రికల్చరల్ 2, పోలీస్ 1, చిత్తూరు మున్సిపల్ కమిషనర్ 3 , డిఆర్డిఎ 3, డియం అండ్ హెచ్1, వి.కోట యం పి డి ఓ1, యంపిడిఓ పలమనేరు 1, యం పి డి ఓ కుప్పం 1, ఎ పి ఎస్ ఆర్ టిసి 1, యంపిడిఓ సదుం 1, పశు సంవర్ధక శాఖ 1, స్కిల్ డెవలప్మెంట్ 1, వాటర్ రిసోర్స్ 1, యంపిడిఓ చిత్తూరు 1, హౌసింగ్ శాఖ 1 వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులు సమస్యలను జిల్లా కలెక్టర్, జిల్లా జాయింట్ కలెక్టర్, డిఆర్ఓ, డ్వామా పీడీ లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు సంబంధించిన జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పిఎం విశ్వకర్మ యోజనను సద్వినియోగం చేసుకోండి

**- జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**
**- పిఎం విశ్వకర్మ యోజన..**
**వృత్తి కళాకారులకు దీవెన : చిత్తూరు ఎమ్మెల్యే**





**చిత్తూరు– సూర్యవాస్తవం :** కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పి. ఎం.విశ్వకర్మ యోజన పథకంను అర్హులైన వారందరూ సద్వి నియోగం చేసుకుని లబ్ధి పొందాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం ఉదయం చిత్తూరు నగరంలోని ఇరువారం పీహెచ్ కాలనీ న్యాక్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పీఎం విశ్వకర్మ యోజన కింద తాపీ మేస్త్రీ మరియు కార్పెం టర్ పనులకు సంబంధించి ప్రారంభించిన శిక్షణా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌తో కలసి చిత్తూరు ఎంఎల్ఏ గురజాల జగన్ మోహన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ పిఎం విశ్వ కర్మ యోజన పథకం కింద 18 రకాలైన చేతి వృత్తుల వారికి ఆర్థిక సహాయం అందించేందుకు ఈ కార్య క్రమాన్ని 2023 సెప్టెంబర్ 17న కేంద్ర ప్రభుత్వం ప్రారంభిం చిందన్నారు. ఈ పథకం కింద ఎంపికై ప్రాథమిక శిక్షణ పూర్తి చేసుకున్న లబ్ధిదారులకు మొదటి విడతలో ఋణ సౌకర్యం అందించడం జరుగుతుందని, ఈ పథకాన్ని సరైన రీతిలో అర్హులందరూ సద్వినియోగం చేసుకుని అభివృద్ధి చెందాలని తెలిపారు. ఈ శిక్షణ పొందిన వారికి రూ.15 వేలు విలువగల టూల్ కిట్, స్టైఫండ్, లక్ష రూపాయల ఋణ సౌకర్యం తో పాటు అధునాతన పనిముట్లు, ఎలా ఉపయోగించి తమ నైపుణ్యాన్ని మెరుగు పరచుకోవాలన్నది తెలియజేయడంతో పాటు, కేంద్ర ప్రభుత్వం జారీ చేయు ధృవ పత్రం గుర్తింపు కార్డు అందించడం జరుగుతుందన్నారు. చిత్తూరు ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదవారిని లక్షాధికారులు చేయడమే లక్ష్యంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, సీఎం చంద్రబాబు నాయుడు పీఎం విశ్వకర్మ యోజన కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ పథకం కింద రుణాలను పొంది వారి వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకొని ఉన్నత స్థితికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మేయర్ అముద, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, మాజీ ఎం ఎల్ సి, మేయర్ లు దొరబాబు, కఠారి హేమలత, డిఆర్డిఏ పిడి తులసి, జిఎం డిఐసి చంద్రశేఖర్, జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి గుణశేఖర్, ఎల్ డి ఎం హరీష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆందోళన కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

**- సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి ఎస్. నాగరాజు పిలుపు**



**చిత్తూరు– సూర్యా వాస్తవం:** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జాతీయ సమితి పిలుపు మేరకు దేశవ్యాప్తంగా ప్రజా సమస్యలపై జరిగే ఆందోళన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిపిఐ కార్యకర్తలకు, ప్రజలకు చిత్తూరు జిల్లా కార్యదర్శి ఎస్ నాగరాజు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా యస్. నాగరాజు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 143 కోట్ల మంది ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలో భాగంగా నిత్యావసర ధరలు ఆకాశం ఎత్తుకు ఎదిగిన నిత్యవసర వస్తువులను నిరుపేద ప్రజలు మార్కెట్లో కొనలేని పరిస్థితిలో ఉన్నారని సరిగ్గా ఒక పూట భోజనం తినే పరిస్థితి కూడా కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు నిత్యవసర వస్తువుల ధరలు తగ్గిస్తానని ఎన్నికల్లో ప్రజలను నమ్మబలికి ఓట్లు వేయించుకొని అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీని నెరవేర్చకపోవడం దారుణం అన్నారు. నిత్యవసర వస్తువుల ధరలను తగ్గించాలని, కులమతాలకు రాజకీయాలకు పార్టీలకు అతీతంగా అర్హత గల ప్రతి నిరుపేదలకు రేషన్ కార్డు మంజూరు చేయాలని, పెట్రోల్ డీజిల్ ధరలను తగ్గించాలని, ప్రజా పంపిణీ వ్యవస్థను పటిష్టం చేయాలని, కుల మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరికి రెండు సెంట్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ దేశవ్యాప్తంగా ధర్నాలు నిరసనలు జరుగుతున్నాయి. అందులో భాగంగా చిత్తూరు జిల్లా వ్యాప్తంగా సిపిఐ నాయకులు నిరసనలు తెలియజేసి ఆయా మండల అధికారులకు వినతి పత్రం సమర్పించాలని పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 06 వ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాకు నాయ కులు కార్యకర్తలు తరలిరావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో సిపిఐ చిత్తూరు నగర కార్యదర్శి వి.సీ. గోపీనాథ్, పార్టీ సీనియర్ నాయకులు కె.మణి, జిల్లా కౌన్సిల్ సభ్యులు పి.రఘు పాల్గొన్నారు.

# ప్రజల ఆరోగ్య సంరక్షణకే ప్రత్యేక నేత్ర వైద్య శిబిరం

- ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్
- కుప్పం ప్రజల జీవన ప్రమాణాలు పెంచిన నేత సీఎం చంద్రబాబు
- నియోజకవర్గ ఇన్చార్జి పి.ఎస్ మునిరత్నం





**కుప్పం – సూర్య వాస్తవం :** ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసమే ప్రత్యేక నేత్ర వైద్య శిబిరాన్ని ప్రారంభించినట్లు టిడిపి కుప్పం నియోజకవర్గం సమన్వయ కమిటీ చైర్మన్, ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ స్పష్టం చేశారు. కుప్పం మండలం కంగుంది పంచా యతీలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రత్యేక నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ , టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి పి.ఎస్ మునిరత్నం, హాజరయ్యారు. ఈ సందర్భంగా కంటి రోగులకు కంటి పరీక్షలు నిర్వహించారు. ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ కంటి రోగులను పలకరించి ఆరోగ్యం జాగ్రత్తగా చూసుకోవాలని కంటి పరీక్ష చేసుకున్న వారికి సున్నితమైన ఆపరేషన్ చేస్తారు కాబట్టి తగు జాగ్రత్తలతో కళ్ళను కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కుప్పం మున్సిపాలిటీ ఇంచార్జ్ రాజ్ కుమార్, వైద్యం శాంతారాం తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పవన్ కళ్యాణ్ 57వ పుట్టినరోజు వేడుకలు



**ఐరాల– సూర్యవాస్తవం:** చిత్తూరు జిల్లా, పూతలపట్టు నియోజక వర్గం, ఐరాల మండలం, మండల కేంద్రమైన ఐరాలలో సోమవారం జనసేన పార్టీ అధినేత ఆంధ్ర రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ 57వ జన్మదినం సందర్భంగా పాతపాళ్యం సర్పంచ్ లోకేష్ రాయల్, జనసేన నాయకులు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మోతుకూరి సోమశేఖర్ నాయుడుతో కలిసి పాతపాళ్యం గ్రామం నుండి ఐరాల అంబేద్కర్ విగ్రహం వరకు 300 మందితో బైక్ ర్యాలీ చేస్తూ జై జనసేన జైజై జనసేన అంటూ జేజేలు కొడుతూ ర్యాలీని ఘనంగా నిర్వ హించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేశారు. తరువాత 400 మందికి పైగా అన్నదాన కార్యక్రమం నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మోతుకూరి సోమశేఖర్ నాయుడు, జనసేన నాయకులు పృధ్వి రాయల్, ఐరాల మండల జనసేన యూత్ లీడర్ వినయ్ రాయల్, మండల ఉపాధ్యక్షులు నవీన్ రాయల్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ప్రసాద్, జలీల్, జన సైనికులు ఫాజల్, మోహన్ రాయల్, చలపతి, శేఖర్, జితేంద్ర రాయల్, సుబ్బు, చందు, సురేష్, మండల జన సైనికులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపముఖ్యమంత్రి జన్మదిన వేడుకలలో జనసేనలోకి చేరికలు




**బంగారుపాళ్యం–సూర్యవాస్తవం:** చిత్తూరు జిల్లా, బంగారుపాళ్యం మండల కేంద్రంలోని జనసేన పార్టీ కార్యాలయంలో సోమవారం ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ 57వ పుట్టినరోజు సందర్భంగా సంక్రాంతిపల్లి పంచా యతీ మిట్టపల్లి గ్రామానికి చెందిన పలువురు వైసీపీ నాయకులు మిట్టపల్లి నుంచి ద్విచక్ర వాహన ర్యాలీతో వచ్చి,జనసేన పార్టీ సిద్ధాంతాలు నచ్చి,మండల బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, వైసిపి నాయకులు ఎం.నాగరాజు ఆధ్వర్యంలో మండల జనసేన అధ్యక్షుడు కోడి చంద్రయ్య సీనియర్ నాయకులు ఆవుల శాంత మూర్తి సమక్షంలో జనసేన పార్టీలో చేరారు. జనసేన పార్టీలో చేరిన వారిలో ఎ.ధనశేఖర్, సి.వెంకటేష్, తేజ, మునీంద్ర, టీ.శ్రీను, లవకుమార్, గణేష్, పి.రమేష్, చిన్నయ్య తదితరులు ఉన్నారు. వారికి జనసేన పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

# డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతి వేడుకలు



**బంగారుపాళ్యం –సూర్యవాస్తవం:** చిత్తూరు జిల్లా బంగారుపాలెం మండలంలో సోమవారం నాలుగు రోడ్ల కూడలిలో రాజా వీధి ముత్యాలమ్మ గుడి ఎదురుగా దివంగత మహానేత డాక్టర్ వైయ స్సార్ రాజశేఖర్ రెడ్డి 15 వర్ధంతి సందర్భంగా, బంగారుపాలెం మండల నాయకులు వైయస్ఆర్ ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ కుమార్ రాజా మాట్లాడుతూ, వైయస్సార్ అంటే మూడక్షరాల పేరు మాత్రమే కాదు కోట్లాది తెలుగు ప్రజల నమ్మకం తెలుగు నేలపై వైయస్ఆర్ చెరిగిపోని జ్ఞాపకం అని తెలిపారు. కార్యక్రమంలో మాజీ శాసనసభ సభ్యురాలు లలిత కుమారి,మండల పార్టీ కన్వీనర్ రామచంద్రా రెడ్డి,ఎంపిపి అమరావతి,జడ్పిటిసి సోమశేఖర్, స్థానిక సర్పంచ్ ఉమాదేవి క్రిష్ణమూర్తి, జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు శరత్ రెడ్డి, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు కిషోర్ కుమార్ రెడ్డి, మాజీ డైరె క్టర్లు ఎల్లప్ప, మొగిలీశ్వర్ పాలాక్షిరెడ్డి, అరుణామల్ రెడ్డి, గోవింద స్వామి, ఈశ్వర్ రెడ్డి సర్పంచ్‌లు వెలుతురు చేను సుబ్రమణ్యం, శేఖర్ రెడ్డి, కాల్వ శ్రీనివాసులు, ఎంపిటిసిలు హేమచంద్ర, హరి,స్వాతికమలాపతి రెడ్డి, పసల భరత్ రెడ్డి, జిల్లా యువత ఉపా ధ్యక్షుడు మహేంద్ర, ఎస్సీ సెల్ అధ్యక్షులు నాగరాజు, గోవిందన్, యువత అధ్యక్షుడు జగదీష్, యువనాయకులు గజేంద్ర, బిస్లరీ కుమార్, సుబ్రమణ్యం, తగ్గువారి పల్లెజగదీష్, ముబారక్, కరుణాకర్, కుట్టి రాయల్, అశోక్, చిన్నా, కుమారస్వామి, బాలాజీ, కార్తిక్, తదితరులు పాల్గొన్నారు. అనంతరం కరిడి వారి పల్లెలో వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్నికి గజ మాల వేసి అన్నదానం కార్యక్రమం నిర్వహించిన స్థానిక సర్పంచ్ రాఘవ రెడ్డి, జేమ్స్, ప్రసాద్ రెడ్డి, బాబు, ప్రవీణ్ రెడ్డి, హరిప్రసాద్ రెడ్డి, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## వాడ వాడలా మహానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి



**వీరబల్లి - సూర్యవాస్తవం :** మండలంలో ని గుర్రప్పగారి పల్లి మరియు వీరబల్లి బస్టాండ్ ఆవరణంలో వైఎస్సార్ విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమం మాజీ ఎంపీపీ గాలివీటి. విజయభాస్కర్ రెడ్డి, వీరనాగిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కోసం ఆరోగ్య శ్రీ, ఫీజు రీఎంబర్స్మెంట్,108, రైతులకు ఉచిత కరెంట్ లాంటి ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజల మనసులో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. ప్రస్తుత ప్రభుత్వం రైతులకు, విద్యార్థులకు ఇచ్చిన హామీలు కూడా నెరవేర్చలేని పరిస్థితి ఏర్పడిందన్నారు వైయస్ జగన్మోహన్ రెడ్డి హయాంలో నిరుపేదలకు అండగా నిలిచి ఎన్నో పథకాలు ప్రవేశపెట్టారని. ప్రస్తుత కూటమి ప్రభుత్వం కూలిపోయే పరిస్థితి కూడా ఎల్లకొంటుందన్నారు 2029లో మళ్లీ వైయస్ జగన్ ముఖ్య మంత్రి అవుతారని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గుర్రప్ప గారిపల్లి సర్పంచ్ తరీగొండ ఈశ్వరయ్య, ఉప సర్పంచ్ సు గమంచి నాగయ్య వైసీపీ సీనియర్ నాయకులు సత్య నారా యణ రెడ్డి, మణి రాజు, సుబ్బరామరాజు, మాదిరెడ్డి వెంకటరామిరెడ్డి మదన్ మోహన్ నాయుడు, ప్రసాద్ రాజు, శివారెడ్డి, ప్రభాకర్ రెడ్డి నాగయ్య, సర్పంచులు గోపినాథ్ రెడ్డి, తాటిగుట్ల. నాగిరెడ్డి, ఎంపీటీసీ సుబ్బారామరాజు,సొసైటీ ప్రెసిడెంట్ రామాంజులు రెడ్డి, ఆశ్రఫ్ అలీ ఖాన్, సోరువు రాము, సానిపాయ రమణ, జేసీయస్ కన్వీనర్ నరేష్ స్వామి,సోషల్ మీడియా రెడ్డెయ్య పాల్గొన్నారు.

## మొక్కలు నాటిన జనసైనికులు



**దువ్వూరు- సూర్యవాస్తవం :** సినీ నటుడు,రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా మైదుకూరు నియోజకవర్గ జనసేన నాయకులు పాశం లక్ష్మీనరసయ్య ఆధ్వర్యంలో దువ్వూరు మండల జనసేన నాయకులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. సోమవారం మండల కేంద్రమైన దువ్వూరులోని పాశం ఎస్టేట్ నందు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. అందులో భాగంగా మొక్కలను నాటి ప్రతిఒక్కరు వృక్ష దువ్వూరు లో భాగం కావాలని పాశం రామమోహన్ తెలిపారు. ఈ సందర్భంగా రామమోహన్ మాట్లాడుతూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటి నీరు పోసి పెంచి పోషించాలని తెలిపారు చెట్ల వలన వాతావరణ కాలుష్యం తగ్గుతుంది అని తెలిపారు. కార్యక్రమంలో జనసేననాయకులు ఏ.రామచంద్రుడు,పాశం కొండయ్య, ముద్దం రమణ, ప్రసాద్ రెడ్డి, శేఖర్, గోపాల్ , హరి ,కృష్ణమూర్తి ,నాగయ్య,జయరామ్ తదితరులు పాల్గొన్నారు.

## వినాయక ప్రతిమలకు పోలీసుల అనుమతి తప్పనిసరి

### - ఒంటిమిట్ట సీఐ కృష్ణం రాజు నాయక్



**సిద్దవటం- సూర్యవాస్తవం:** వినాయక ప్రతిమలకు పోలీసుల అనుమతి తప్పనిసరి అని ఒంటిమిట్ట సీఐ కృష్ణం రాజు నాయక్ స్పష్టం చేశారు. సిద్దవటం పోలీస్ స్టేషన్లో సోమవారం పీస్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వినాయక పండుగను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలన్నారు. ఉదయం 5 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు మాత్రమే సౌండ్ సిస్టం ను ఏర్పాటు చేసుకోవాలన్నారు. వినాయక ప్రతిమల వద్ద డీజే లకు అనుమతి లేదన్నారు. ప్రతి వినాయక విగ్రహానికి 15 మంది సభ్యుల కమిటీ ఏర్పాటు చేసుకోవాలని ఏదయినా జరిగితే కమిటీ సభ్యులదే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. 3, 6, 7, 9 రోజులకు వినాయక ప్రతిమలు నిమజ్జనానికి సిద్దవటం పెన్నానది వద్దకు తీసుకుని రావాలన్నారు. నిమజ్జనం చేయాలని ఆయా రోజుల్లో రాత్రి 9 గంటల లోపు వినాయక ప్రతిమలు నిమజ్జనం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ శ్రీనివాసులు, హెడ్ కానిస్టేబుల్ చంద్రశేఖర్ రాజు, పోలీసులు, ప్రజలు పాల్గొన్నారు.

## నేత్రాలను మట్టిపాలు కాకుండా ఇతరులకు ఉపయోగపడేలా దానం చేయండి

**ప్రొద్దుటూరు- సూర్య వాస్తవం:**

నేత్రాలను మట్టి పాలు కాకుండా ఇతరులకు ఉపయోగపడేలా దానం చేయాలని ఆప్తాల్మిక్ అధికారి కేజే రఘురామిరెడ్డి తెలిపారు. సోమవారం నేత్ర దాన పక్ష ఉత్సవాల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో కమిషనర్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ ఐఏఎస్ చేపూరి హరికిరణ్ ఆదేశానుసారం జాయింట్ డైరెక్టర్ ఆఫ్ ఎన్ సిసిబి డాక్టర్ సునీల్ కుమార్ నాయక్ ఆధ్వర్యంలో కడప జిల్లా అంధత్వ నివారణ సంఘం మేనేజర్ డాక్టర్ సునిత నేతృత్వంలో పట్టణంలో ఆయన ఆధ్వర్యంలో 6 అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సిబ్బంది తో రాజీవ్ సర్కిల్ నుండి శివాలయం సర్కిల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.




అనంతరం నేత్ర దానం గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రఘు రామిరెడ్డి మాట్లాడుతూ దేశములో సుమారు 12 లక్షల మంది పూర్తి అంధత్వం తో బాధపడుతున్నరని వారికి తోడు ప్రతి సంవత్సరం 50 వేల మంది పెరుగుతున్నారని వివరించారు. ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం సంవత్సరంనకు 50 వేలు కార్డియాలు కావాల్సి ఉంటే కేవలం 20 నుండి 30000 వేలు మాత్రమే లభ్యం అవుతున్నాయన్నారు. కావున ప్రతి ఒక్కరు తమ మరణనంతరం మట్టి, గాలిలో కలిసి పోయే మన నల్లగుడ్డు పొరలు మాత్రమే దానం చేస్తే పూర్తి అందత్వంతో బాధపడే అంధుల ఇద్దరికి చూపును ప్రసాదించినట్లు అని తెలిపారు. స్త్రీ, పురుష, కుల, మత, వయసు భేదం లేకుండా ఎవరు అయిన నేత్రంలను దానం చేయవచ్చున్నారు. హెచ్ఐవి ఎయిడ్స్, క్యాన్సర్ తో బాధపడి చనిపోయిన వారి నేత్రం లు పనికి రావని తెలిపారు. ముందుగా మన ఆరోగ్య ముఖా సిబ్బంది అందరు నేత్ర దానం చేసే దానికి ముందుకు వచ్చి మార్గ దర్శకులు పట్టు కావాలని కోరారు. అనంతరం ముఖ్యఅతిథి డాక్టర్ శివ ప్రసాద రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆగస్టు 25 నుండి సెప్టెంబరు 8 వరకు జరిగే నేత్ర దాన పక్ష ఉత్సవాల సందర్భంగా అవగాహన కార్యక్రమాలు విరివిగా చేపట్టి అంధత్వాన్ని తగ్గించాలని సూచించారు. కార్యక్రమంలో కంటి చికిత్స అధికారి తేజ, హెల్త్ ఎడ్యుకేషన్ అధికారి శోభా రాని, ఎంపీహెచ్ సుబ్బరాయుడు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## విద్యార్థినిలపై లైంగిక వేధింపులకు పాల్పడితే కఠిన చర్యలు

### - మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి రూ.లక్ష ఆర్థిక సాయం - బాలయోగి గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ సస్పెండ్





**లక్కిరెడ్డిపల్లె - సూర్య వాస్తవం:** విద్యార్థినిలపై లైంగిక వేధింపులకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకొని తీవ్రంగా శిక్షించడం జరుగుతుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. లక్కిరెడ్డిపల్లె మండలంలోని బాలయోగి గురుకుల పాఠశాలలో ఐదో తరగతి చదువుతున్న విద్యార్థిని లైంగిక వేధింపులకు గురి కావడంతో బాలయోగి గురుకుల పాఠశాలను సోమ వారం రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థినిలపై లైంగిక వేధింపులకు పాల్పడడం క్షమించరాని నేరమని లైంగిక వేధింపులకు పాల్పడిన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకొని తీవ్రంగా శిక్షించాలని పోలీస్ అధికారులకు సూచించారు. రాష్ట్రంలో ఎక్కడైనా విద్యార్థినులపై లైంగిక వేధింపులకు పాల్పడినట్లయితే బాధితులు తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ సందర్భంగా లైంగిక వేధింపులకు గురైన విద్యార్థినికి మంత్రి ప్రభుత్వం తరఫున,తన సొంత డబ్బు లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అంద జేయడం జరుగుతుందన్నారు. విద్యార్థిని చదువుకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.విద్యార్థినికి మెరుగైన వైద్యం అందించాలని సంబంధిత అధికారులకు సూచించారు. సెప్టెంబర్ 01వ తేదీ ఆదివారం సాయంత్రం జరిగిన ఈ సంఘటన ఇంతవరకు తమ దృష్టికి రాలేదని ఇలాంటి సంఘటనలు తిరిగి పునరావృతమైతే గురుకుల పాఠశాలలో పనిచేస్తున్న ప్రతి ఒక్కరిని సస్పెండ్ చేసి ఇంటికి పంపడం జరుగుతుందన్నారు. లైంగిక వేధింపులకు పాల్పడిన ప్రిన్సిపల్ భర్త ను లక్కిరెడ్డిపల్లె పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రంగస్వామి, తహశీల్దార్ లక్ష్మీప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

## నగరంలో క్లీన్ ఆంధ్ర గ్రీన్ ఆంధ్ర శ్రమదానం

### - అన్నదానం, బైక్ ర్యాలీ

**కడప- సూర్య వాస్తవం:**

జనసేన అధినేత ఎపి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన పురస్కరించుకొని కడప నగరంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. నగరంలో క్లీన్ ఆంధ్ర గ్రీన్ ఆంధ్ర పేరుతో జనసేన నాయకులు ప్రమాదానా కార్యక్రమాన్ని నిర్వహించారు. గోకుల్ లాడ్జి కూడలి లో రోడ్లపై చెత్తను ఊడ్చుతు, కాలువలను శుభ్రం చేస్తూ కార్యక్రమాన్ని నిర్వ హించారు. జనసేన నాయకులు జివి రమణ, మాలే శివ ల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఉమ్మడి కడప జిల్లా కోఆర్డినేటర్, కడప అసెంబ్లీ ఇంచార్జీ సుంకర శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ అధినేత పకృతి ప్రేమికుడు పర్యావరణ



పరిరక్షకులు కావడం వల్ల ఆయన స్పూర్తితో ఈ శ్రమదానా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింద న్నారు. పవన్ చేస్తున్న మంచి కార్యక్రమాలకు మద్దతుగా మా వంతుగా నగర పారిశుద్ధమైన




లక్ష్యంగా నేను ఆంధ్ర గ్రీన్ ఆంధ్ర కార్యక్రమాన్ని చేపట్టమ న్నారు. అయన అశయాలకు అణుగునమైన శాఖలు తీసుకున్నారని, డిప్యూటీ సీఎం గా పవన్ రెండు నెలల పాలన తన మార్కు పాలను చూపించారని రానున్న రోజుల్లో మరిన్ని మంచి కార్య క్రమాలు చేయడం ఖాయమన్నారు. పవన్ జన్మదినము తమకు పండుగ దినమని, అందువల్లే ప్రతి ఒక్కరు సంతోషంగా ఈ వేడుకలు చేసు కుంటు న్నారని, రానున్న రోజుల్లో పార్టీని మరింత ప్రజల్లోకి తీసుకెళ్లి అయన అశయం కోసం మరింతగా కృషి చేస్తామన్నారు.

**అన్నధానం.. బైక్ ర్యాలీ..కేక్ కటింగ్. :**

జన్మదిన వేడుకలు బాగా అప్సర కూడలిలో జనసేన నాయకుడు నాగేంద్ర ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికులకు అన్నదానం చేశారు. ఉమ్మడి కడప జిల్లా కోఆర్డినేటర్, కడప అసెంబ్లీ ఇంచార్జీ సుంకర శ్రీనివాస్, మాలే శివ, జివి రమణ ఇతర ఇతర నాయకులు పాల్గొన్నారు. పవన్ జన్మదినాన్ని పురస్కరించుకొని చేపట్టిన సేవా కార్యక్రమాల్లో భాగంగా ఈ అన్నదాన కార్యక్రమం చేపట్టామన్నారు. అనంతరం నగరంలో బైక్ ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ కూడలిలో భారీ కేక్ కట్ చేసి సంబరాలు జరుపు కున్నారు. అనంతరం పార్టీ కార్యాలయంలో రక్తదానం నిర్వహించారు.

## ముఖ్యమంత్రి సహాయనిధికి రూ.లక్ష



**నంద్యాల-సూర్య వాస్తవం, సెప్టెంబర్ 02:** రాష్ట్రంలో ఇటీవల కురిసిన వర్షాలు, వరదల కారణంగా. అనేక కుటుంబాలు నిరాశ్రయులయ్యారు. వరద బాధితుల సహాయార్థం జంబులయ్య మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వర్థం శెట్టి విద్యావతి ముఖ్యమంత్రి సహాయనిధికి లక్ష రూపాయల చెక్కును జిల్లా కలెక్టర్ కి అందజేశారు. సోమవారం కలెక్టరేట్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ జి. రాజకుమారికి వరద బాధితుల సహాయార్థం మానవతా దృక్పథంతో లక్ష రూపాయల చెక్కును చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ అందచేశారు.

## సి.బెళగలలో రక్తదానం



**కోడుమూరు-సూర్య వాస్తవం:** సి.బెళగల్ మండలంలో ఎంఎల్ఏ బొగ్గుల దస్తగిరి ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి మరియు పంచాయతీరాజ్,అటవీ, శాఖ పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా సి.బెలగల్ మండలంలో జనసేన నాయకులు మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకుల ఆహ్వానం మేరకు, అక్కడికి వెళ్లి రక్తదాన శిబిరాన్ని సందర్శించి, వారికి పండ్లు అందచేశారు. అలాగే స్థానికంగా ఉన్న సి.బెళగల్ చెరువును సందర్శించి, ఇరిగేషన్ సూపర్డెంట్ ఇంజనీర్ తో మాట్లాడి వెంటనే చెరువును నింపాలని అధికారులని ఆదేశించారు. ఈకార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ మండలం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఫిర్యాదులను నిర్ణిత సమయంలోపల పరిష్కరించండి

### జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా



**నంద్యాల-సూర్య వాస్తవం ప్రతినిధి- సెప్టెంబర్ 02:** నంద్యాల జిల్లాబొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుండి విచ్చేసిన ఫిర్యాదిదారుల సమస్యలను జిల్లా ఎస్పీ అడిగి తెలుసుకుని సంబంధిత అధికారులతో స్వయంగా ఫోన్ లో మాట్లాడి చట్టపరిధిలో ఫిర్యాదిదారుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని , ఫిర్యాదులను మళ్ళీ పునరావృతం కాకుండా చూడాలని , ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించ రాదని సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్ లో మాట్లాడి పరిష్కారం చూపాలని ఆదేశించారు. ఈ "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" కార్యాక్రమంలో సివిల్ తగాదాలు, అత్తారింటి వేధింపులు,కుటుంబ కలహాలు, అన్నదమ్ముల ఆస్థి పంపకాలలో మనస్పర్ధలు మొదలగునవి ఉన్నాయి.



# పంట నష్టంపై ప్రాథమిక నివేదికలు ఇవ్వండి



**నంద్యాల-సూర్య వాస్తవం, సెప్టెంబర్ 02:** భారీ వర్షాలతో వాగులు, వంకలు పొంగి బ్రిడ్జిలపై ప్రవహిస్తున్న నీటికిరువైపులా నిరంతర నిఘా ఉంచి రాకపోకలకు అనుమతించవద్దని జిల్లా కలెక్టర్ రాజకుమారి రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని సెంటనరీ హాల్లో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా భారీ వర్షాలు, పిజిఆర్ఎస్, సంక్షేమ హాస్టళ్ల పనితీరు, ఈ-పంట, పారిశుధ్యం, రక్షిత మంచినీటి సరఫరా తదితర అంశాలపై జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ రెండు రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు వాగులు వంకలు పొంగిపొర్లుతున్న నేపథ్యంలో బ్రిడ్జిలపై పారుతున్న నీటిలోకి రాకపోకలు నిలుపుదల చేసి ఇరువైపులా నిరంతర నిఘా ఉండాలని రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. ప్రధానంగా నల్లమల్ల అటవీ ప్రాంతంలో కురిసిన భారీ వర్షాల వల్ల శ్రీశైలం, నందికొట్కూరు నియోజకవర్గాలలోని అన్ని మండలాల్లో లోతట్టు ప్రాంతాలు జలమయ మయ్యాయని నీరు నిల్వ ఉండకుండా బయటకు పంపేందుకు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటూ అక్కడి ప్రజానీకానికి సంబంధిత అధికారులు అందుబాటులో వుండి అత్యవసర సేవలు అందించాలన్నారు. వర్షాలకు దెబ్బతిన్న పంట పొలాలు, పండ్ల తోటలు, పశు నష్టాన్ని అంచనా వేసి ప్రాథమిక నివేదికలు అందజేయాలని వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ రంగాల అధికారులను ఆదేశించారు. వర్షాల వల్ల క్షేత్రస్థాయిలో జరిగిన నష్టాన్ని అంచనా వేసి ఇవ్వాలని అంకెల గారిడి ఇస్తే తాను ఒప్పుకోనని స్పష్టం చేశారు. జిల్లాలో ఇ-పంట నమోదు నత్త నడకగా నడుస్తోందని ఇప్పటికే పూర్తయింటే ప్రయోజనకరంగా ఉండేదని నిర్ణీత గడువులోగానైనా పూర్తి చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపాలని వ్యవసాయ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

జిల్లాలో 27,203 మట్టి మిద్దెలు ఉన్నాయని, వర్షాల వల్ల పాక్షికంగా, పూర్తిగా దెబ్బతిన్న గృహాల నివేదికలు ఇవ్వాలని పంచాయతీ అధికారిని ఆదేశించారు. జిల్లాలో పారిశుధ్య పరిస్థితులు అధ్వాన స్థితిలో ఉన్నాయని వర్షాల నేపథ్యంలో పారిశుధ్య చర్యలు ముమ్మరం చేసి ఆరోగ్య జిల్లాగా ఉండేలా చర్యలు తీసుకోవాలని పంచాయతీ, మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ఇంత పెద్ద ప్రభుత్వ యంత్రాంగం ఉండి వేంపెంట గ్రామంలో 30 డయేరియా కేసులు నమోదయ్యాయన్నారు. ఆర్డబ్ల్యూఎస్ ఏఈలు క్షేత్రస్థాయిలో అధ్వాన పరిస్థితిలో పనిచేస్తున్నారని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఒకరి మీద ఒకరు చెప్పుకోకుండా సమన్వయంతో పనిచేసి డయేరియాను నియంత్రణలోకి తెస్తూ ఇకపై ఏ ఒక్క కేసు నమోదైన ఉపేక్షించేది లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లాలో ఉన్న 142 సంక్షేమ హాస్టళ్ల విద్యార్థులకు మెనూ ప్రకారం ఆహార పదార్థాలు ఇవ్వడం లేదని ఆదివారం జరిగిన సంఘటన గుర్తు చేస్తూ ఇకపై ఏ హాస్టల్లోనైనా ప్రభుత్వ మెనూ ప్రకారం ఇవ్వకపోతే తీవ్రమైన కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. సంబంధిత హాస్టళ్లను ఆర్డీవోలు, తాసిల్దారులు, స్పెషల్ అధికారులు తరచూ తనిఖీలు నిర్వహిస్తూ వాస్తవ నివేదికలను ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ ఎ. పద్మజ, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలకు దెబ్బతిన్న నష్ట వివరాల నివేదికలివ్వండి



**నంద్యాల-సూర్య వాస్తవం ప్రతినిధి:** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన కారణంగా జిల్లాలో రెండు రోజులు పాటు కురిసిన భారీ వర్షాలకు 11, 238 హెక్టార్లలో పంట నష్టం వాటిల్లిందని అధికారులు ప్రాథమిక అంచనా వేశారని రాష్ట్ర రోడ్లు భవనాలు, మౌలిక వసతులు శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం రాష్ట్ర సచివాలయం నుండి టెలికాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, సంబంధిత అధికారులతో మంత్రి సమీక్షించారు. జిల్లాలో భారీ వర్షాల వల్ల దెబ్బతిన్న పంటలు, రోడ్లు, శిలావస్థలో ఉన్న మట్టి మిద్దెలు, పారిశుధ్య చర్యలు తదితర అంశాలపై మంత్రి వివరాలు అడిగి తెలుసుకున్నారు. వర్షాలు కొనసాగుతుండడంతో నష్ట తీవ్రత అధికంగా ఉండే అవకాశం ఉందని జరిగిన నష్టాన్ని అంచనా వేసి వాస్తవ నివేదికలు అందజేయాలని మంత్రి ఆదేశించారు. వర్షాలకు గ్రామాలలో 6 పక్కా ఇళ్ళు పూర్తిగా, 43 గృహాలు పాక్షికంగా దెబ్బతిన్నాయన్నారు. జిల్లాలో 2 గొర్రెలు మృత్యువాత పడ్డాయని మంత్రి తెలిపారు. పాములపాడు మండలం వేంపేట గ్రామంలో డయేరియా కేసులు పెరగకుండా 24 గంటల పాటు వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి వైద్య సేవలు అందించాలని మెడికల్ అధికారులను మంత్రి ఆదేశించారు. జిల్లాలో కుందు మద్దిలేరు, పాలేరు వాగుల ప్రవాహాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ పరివాహక ప్రాంతాల్లో మునిగిన పంటల నష్టాన్ని అంచనా వేయాలని మంత్రి అధికారులు ఆదేశించారు. మట్టిమిద్దెలు ఉన్న గ్రామాలలో ప్రాణ నష్టం జరగకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని అధికారులను సూచించారు. వర్షాలతో దెబ్బతిన్న రహదారులపై నష్ట వివరాలను సేకరించి నివేదికలు ఇవ్వాలని ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ అధికారులను మంత్రి ఆదేశించారు. దోమల నివారణ, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పటిష్ట చర్యలు తీసుకుంటూ పారిశుధ్య పనులు ముమ్మరం చేయాలని మంత్రి సంబంధిత అధికారులను ఆదేశించారు.

# ప్రజా సమస్యలను వేగవంతంగా పరిష్కరించండి

### జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా





**నంద్యాల-సూర్య వాస్తవం:** జిల్లా కేంద్రంలో పిజిఆర్ఎస్ వ్యవస్థను పటిష్టం చేశామని, ప్రజా సమస్యలపై వెంటనే స్పందించి వేగవంతంగా నాణ్యతతో పరిష్కరించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని సెంటినరీ హాలులో పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రసెల్ సిస్టం- (పిజిఆర్ఎస్) కార్యక్రమంలో పాల్గొని జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. డిఆర్వో ఎ. పద్మజ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు ఉమామహేశ్వరి, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి నాణ్యతతో పరిష్కార మార్గాలు చూపాలని జిల్లా అధికారులను సూచించారు. కలెక్టరేట్లో పిజిఆర్ఎస్ సిస్టంను పటిష్టం చేశామని,ముఖ్యమంత్రి కార్యాలయం నుండి కూడా సిబ్బందికి శిక్షణ ఇచ్చారని ఈ మేరకు ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యానికి తావు లేకుండా నిర్ణీత కాల పరిమితిలోగా పరిష్కార మార్గాలు చూపాలన్నారు. దరఖాస్తులు ఎట్టి పరిస్థితుల్లోనూ బియాండ్ ఎస్ ఎల్ ఏ లోకి వెళ్లకుండా చూడటంతో పాటు రీఓపెన్ కాకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు. అర్జీల పరిష్కారంలో అలక్ష్యం చేయకుండా అర్జీదారులు సంతృప్తి పరిచేలా చూడాలని అధికారులకు సూచిం చారు.

పత్తికొండ పట్టణంలో వినాయక ఉత్సవాలు ఐదు రోజుల నిర్వహించేల అనుమతి కొరకు ఆర్డిఓ, పోలీస్ అధికారుల దగ్గర వెళితే వారు కనీసం మర్యాదగా వ్యవహరించగా పోగ విశ్వహిందూ పరిషత్, గణేష్ ఉత్సవ సమితి సభ్యులపై బైండోవర్ కేసులు పెడతాం అంటూ అధికారులు బెదిరించడం ఎంతవరకు సబబు అని వారు ప్రశ్నిస్తున్నారు. అనుమతులు కొరకు వెళితే కేసులు పెడతామంటూ భయభ్రాంతులకు గురిచేయడం హేయమైన చర్యగ వారు మండిపడ్డారు. ప్రజల కొరకు అధికారుల లేక అధికారుల కోసం ప్రజలు ఉన్నారా అనేది అర్థం కాని పరిస్థితిలో పత్తికొండ ప్రజలు ఉన్నారని తెలిపారు. పత్తికొండ రెవెన్యూ డివిజన్ అయినందుకు పత్తికొండ పట్టణం లో వినాయక చవితి ఉత్సవాలు ఐదు రోజులకు ఎట్టి పరిస్థితుల్లో జరిపి తీరుతామని... అవసరమైతే హైకోర్టు కైనా వెళ్లి కోర్టు ద్వారా అనుమతులు తీసుకోనీ వస్తామని విశ్వహిందూ పరిషత్ , హిందూ సంఘాలు,గణేశ్ ఉత్సవ సమితి సభ్యులు తెలిపారు. ఈ విషయంపై ఎంతటి వరకు అయినా వెళ్తామని వెనక్కు తగ్గే ప్రసక్తే లేదని వారు తెలిపారు.

# ముస్లిం మైనారిటీల పక్షపాతి వైయస్సార్

- ధనికుల విద్యను మైనారిటీలకు చేరువ చేసిన మహానేత
- వైయస్ రాజశేఖర్ రెడ్డి వల్లే ముస్లిం విద్యార్థులకు స్కాలర్షిప్పు
- ప్రజల బాగు కోరిన పాలకుడు
- వైఎస్ఆర్ ఇచ్చిన 4 శాతం రిజర్వేషన్ల వల్ల మైనారిటీలకు ఎనలేని మేలు
- రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే వైయస్సార్ చివరి ఆశయం
- ఆయనకు అదే నిజమైన నివాళి
- రాష్ట్ర మైనార్టీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నేత ఎన్. అరిఫ్ అలీ

**అనంతపురం (సూర్య వాస్తవం)**

మహానేత, దివంగత మాజి ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నేత ఎన్. ఆరిఫ్ అలీ ఆధ్వర్యంలో సోమవారం నాడు వైయస్ఆర్ కు ఆయన ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం రాష్ట్ర మైనార్టీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నేత ఎన్. ఆరిఫ్ అలీ మాట్లాడుతూ దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డిని మైనారిటీల పక్షపాతి ముస్లింల శ్రేయోభిలాషిగా ఎన్. అరిఫ్ అలీ అభివర్ణించారు. వైఎస్సార్ను మైనార్టీ ప్రజలు తమ జీవితంలో మరచిపోరని అన్నారు. ముస్లింల సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లగానే తక్షణం పరిష్కరించిన గొప్ప మనసున్న నాయకుడు వైయస్సార్ అని ఆయన చెప్పారు. ఇప్పటివరకు మైనారిటీలకు మేలు చేసింది దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి మాత్ర మేనని ఆయన వల్లే ముస్లిం విద్యార్థులకు స్కాలర్షిప్పు వచ్చాయని, వైఎస్ఆర్ ఇచ్చిన 4 శాతం రిజర్వేషన్ల వల్ల మైనారి టీలకు ఎనలేని మేలు జరిగిందని ఆయన చెప్పారు. అప్పట్లో.. ముస్లిం మైనారిటీలకు రిజర్వేషన్లు కల్పించే విషయంలో దివంగత నేత వైయస్ రాజశేఖర రెడ్డి ఫార్ములాను జాతీయ స్థాయిలో కేంద్రం అమలు చేసిందన్నారు.



ఒబిసిలకు కల్పించిన 27 శాతం రిజర్వేషన్లలో ముస్లిం మైనారిటీలకు 4.5 శాతం సబ్ కోటాను కేటాయిస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకొని విద్య, ఉద్యోగాల్లో ముస్లింలకు ఈ రిజర్వేషన్లు అప్పట్లో అమలు చేశారని తెలిపారు. గతంలో ఉత్తరప్రదేశ్ శాసనసభ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని కాంగ్రెసు నేతృత్వంలోని అప్పటి యుపిఎ ప్రభుత్వం మన్మోహన్ సింగ్ అధ్యక్షతన జరిగిన మంత్రివర్గం సమావేశంలో ముస్లిం రిజర్వేషన్లపై అప్పుడు నిర్ణయం తీసుకున్న సంగతిని గుర్తు చేశారు. ధనికుల విద్యను మైనారిటీలకు చేరువ చేసిన మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి ముస్లింల పరిస్థితి ఇది. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి వారి సంక్షేమం కోసం రిజర్వేషన్లు కల్పించడం వరంగా మారిందన్నారు. 'బీసీ–ఈ'గా గుర్తించి ఆ మేరకు జీవో ఇచ్చి వారి జీవితాల్లో శాశ్వతంగా వెలుగులు నింపారనీ కొనియాడారు. ఫలితంగా ముస్లింలకు సమాజంలో గౌరవం పెరిగిందినీ రిజర్వేషన్లను సద్వినియోగం చేసుకుని వేలాది మంది ఉద్యోగాలు పొందారన్నారు. ధనికులకే పరిమితమైన వైద్య విద్యలో ఉచితంగా సీట్లు పొంది డాక్టర్లుగా స్థిరపడ్డారనీ గుర్తు చేశారు. ఫీజు రీయింబర్స్మెంట్తో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఓబీసీ విద్యార్తులకు పెద్ద చదువులు, ఆరోగ్యశ్రీతో కార్పొరేట్ వైద్యాన్ని పేదలకు అందచేసిన నిజమైన విద్యాధికుడు, డాక్టర్ వైయస్సార్. రెండు రూపాయల బియ్యం, వృద్ధులకు, వికలాంగులకు నెలనెలా పెన్షన్లు, అర్హులందరికీ తెల్లకార్డులు, బడుగు, బలహీనవర్గాలకు ఇచ్చిన అండదండలు, అన్నింటికీ మించి ప్రజల పట్ల, ప్రజాసేవ పట్ల ఆయనకున్న చిత్తశుద్ధి, నిబద్ధత తిరిగి రెండోసారి అధికారాన్ని తెచ్చిపెట్టాయనీ విలువలు, విశ్వసనీయతలే ప్రాణంగా... రైతులు, సేద్యం, పేదలు, అభివృద్ధి కి కేరాఫ్ అడ్రస్ వైయస్ రాజశేఖర్ రెడ్డి నిలిచారన్నారు. రాజశేఖర రెడ్డి ఎప్పుడూ ప్రజల కోసమే బతికారని.. ఒక్కమాటలో చెప్పాలంటే అసలైన ప్రజా నాయకుడు వైయస్సార్ అని అన్నారు. ఆ రోజుల్లో రాజశేఖర్రెడ్డి ఎండను, వర్షాన్ని లెక్క చేయకుండా పాదయాత్ర చేశారని గుర్తుచేశారు. రాహుల్ గాంధీ చేసిన భారత్ జోడో యాత్రకు వైఎస్ రాజశేఖర రెడ్డి పాదయాత్రే స్ఫూర్తిగ తీసుకున్నారని తెలియజేశారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి వీర విధేయుడుగా ఉన్నారని రాహుల్ గాంధీ నీ ప్రధాని చేయడం రాజశేఖర్ రెడ్డి ఆశయమని నిజమైన వైయస్సార్ అభిమానించే కోట్లల్లో అభిమానులు ఆయన సంకల్పించిన ఆశయానికి కట్టుబడి రాహుల్ గాంధీని ప్రధానమంత్రి లక్ష్యంగా పెట్టుకొని పనిచేయాలని రాష్ట్ర మైనార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ నేత ఎన్ . అరిఫ్ అలీ పిలుపునిచ్చారు.

## యువతకు ఆదర్శం..

# ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

### జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకల్లో ఎమ్మెల్యే షాజహాన్ బాషా

**మదనపల్లె క్రైమ్-సూర్య వాస్తవం:**

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు సోమవారం జనసేన పార్టీ రాయలసీమ కో–ఆర్డినేటర్ దారం అనిత ఆధ్వర్యంలో బెంగళూరు బస్టాండ్ వద్ద ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే షాజహాన్ బాషా హాజరయ్యారు. ముందుగా కేక్ కట్ చేసి నాయకులు,కార్యకర్తలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అహర్నిశలు ప్రజల సంక్షేమం కోసం పరితపించే నాయకుడు పవన్ కళ్యాణ్ అని కితాబునిచ్చారు. ఆయన చురుకుతనం, ఆలోచన పరమైన నిర్ణయాలు రాష్ట్ర అభివృద్ధికి దోహద పడతా యన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో కలిసి పవన్ కళ్యాణ్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అనంతరం దారం



అనిత మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ఎంతో సమర్థవంతమైన, మేధస్సు కలిగిన నాయకుడని తెలిపారు. రాష్ట్రంలో వైకాపా పాలనను అంతమొందించేందుకు టిడిపితో జతకట్టి,కూటమి ప్రభుత్వం ఏర్పాటుకు కృషి చేసి రాష్ట్ర అభివృద్ధికి బాటలు వేశారని కొనియాడారు. టిడిపి–జనసేన పార్టీల దోస్తీ భవిష్యత్తులోనూ దిగ్విజయంగా




ముందుకు సాగాలని కోరుకున్నారు. ఆ భగవంతుడి ఆశీస్సులతో, ప్రజల దీవెనలతో పవన్ కళ్యాణ్ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఇందులో భాగంగా ప్రజలకు పెద్దఎత్తున అన్న వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# పేదల గుండెచప్పుడు వైఎస్సార్

### కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్.రెడ్డి సాహెబ్

**మదనపల్లె క్రైమ్ సూర్య వాస్తవం:** పేదల గుండెచప్పుడు దివంగత మహానేత, మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని మదనపల్లి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు ఎస్.రెడ్డి సాహెబ్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక బీ.కే.పల్లి వైఎస్ఆర్ కాలనీలో వైఎస్ఆర్ 15వ వర్ధంతి ని ఘనంగా నిర్వహించుకున్నారు. ఇందులో భాగంగా మహానేత విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, పేదలకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా రెడ్డి సాహెబ్ మాట్లాడుతూ రాహుల్ గాంధీని ప్రధానిని చేయడమే లక్ష్యంగా రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిల కృషి చేస్తున్నారని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ రాజశేఖర్



రెడ్డికి, రెండుసార్లు ముఖ్యమంత్రిగా అవకాశం ఇవ్వడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా రాజశేఖర్ రెడ్డి, దేశంలో ఎక్కడా లేనటువంటి సంక్షేమ పథకాలను అమలు చేసి చరిత్ర సృష్టించారన్నారు. కాంగ్రెస్ పార్టీకి విధేయతగా రాజశేఖర్ రెడ్డి సేవలందించారని గుర్తు చేశారు. ఇందిరమ్మ పక్క గృహాలు, ఆరోగ్యశ్రీ, రైతులకి ఉచిత విద్యుత్, మైనారి టీలకి నాలుగు శాతం రిజర్వేషన్, రైతులకు ఋణమాపీ వంటి అనేక సంక్షేమ పథకాలతోపాటు రాష్ట్ర అభివృద్ధికి పెద్దపీట వేశారన్నారు. స్వర్గీయ రాజశేఖర్ రెడ్డిని ప్రజలు నేటికి దైవంగా భావిస్తున్నారని కొనియాడారు. రాహుల్ గాంధీని ప్రధాన మంత్రి చేయడానికి రాజన్న బాటలో తామంతా నడుస్తామన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హొదా కాంగ్రెస్ తోనే జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శరత్ కుమార్ రెడ్డీ, నాగరాజ ,పాలేటి, మహమ్మద్,అన్వర్,బక్షు సయ్యద్,సోను,అమీర్ జాన్, ఈశ్వరమ్మ పాల్గొన్నారు.

# నకిలీ గాళ్ళు..!

- ఆధార్ సెంటర్ నిర్వాహకుడిని బెదిరించిన వైనం
- నకిలీ విలేకర్లపై చర్యలు తీసుకోవాలని బాధితులు వేడుకోలు
- నకిలీ విలేకరులతో తస్మాత్ జాగ్రత్త

**అనంతపురం వైద్యం (సూర్య వాస్తవం):** యూట్యూబ్ లో పేర్లు నమోదు చేసుకోవడం విలేకరులమంటూ అధికారులను మరియు కొందరు అమాయకుల వద్ద హల్చల్ చేయడం వీరు నిత్యం చేసే పని.. వీరు కనీసం 7, 10 వ తరగతి కూడా ఉత్తీర్ణత కాని వాళ్ళు. విలేకరులమంటూ అనంతపురం లో కొందరు నకిలీగాళ్ళు హల్చల్ చేస్తూ ఇండియన్ బ్యాంకులో ఆధార్ సెంటర్ నిర్వహిస్తున్న నూర్ భాషా వద్ద డబ్బులు డిమాండ్ చేశారు. అంతేకాకుండా బ్యాంక్ అధికారుల వద్ద కూర్చుని పైరవీలు చేశారు. వివరాల్లోకి వెళితే.... అనంతపురం నగరంలో ఇండియన్ బ్యాంక్ లో ఆధార్ సెంటర్ కు వెళ్లి అధిక ధరలు వసూలు చేస్తున్నావని నిర్వాహకుడు నూర్ భాషాను డబ్బులు ఇవ్వాల్సిందిగా బ్లాక్ మెయిల్ చేశారు. దీనికి నిర్వాహకుడు వినియోగదారుల నుండి ఎలాంటి అధిక మొత్తము వసూలు చేయలేదని అలాంటి వాటిని మేము ప్రోత్సహించమని మేము అధిక వసూలు చేస్తున్నట్టు మీ దగ్గర ఎలాంటి ఆధారాలు ఉన్న వెళ్లి అధికారులకు తెలియజేయండి అని వెల్లడించాడు. బాధితుడు నూర్ భాషా వారిని ఐ డి కార్డ్ అడగగా అందుకు వారు మమ్మల్ని ఐ డి కార్డ్ అడుగుతావా అంటూ అసభ్య పదజాలంతో బాధితుడిని, బ్యాంకు సిబ్బంది పై విరుచుకుపడ్డారు. నీ సంగతి తర్వాత చూస్తామంటూ బెదిరింపులకు పాల్పడ్డారని బాధితుడు నూర్ భాషా మీడియా ముందు వాపోయాడు. ఇలాంటి నకిలి విలేకర్ల పై పోలీసులు తగు చర్యలు తీసుకోవాల్సిందిగా బ్యాంకు సిబ్బంది కోరుతున్నారు. కనీస విద్యార్హతలు లేని వీరు, నకిలీ విలేకరులుగా బ్లాక్ మెయిలింగ్ లకు పాల్పడడం అధికారులను బెదిరించడం వీరికి పరిపాటీగా మారిందనీ వీరిలో కొందరికి వార్తలు రాయడానికి కూడా రాదని, కొందరు సీనియర్ విలేకర్లు సహకరించడం గమనించదగ్గ విషయం. ఇప్పటికైనా ఇలాంటి నకిలిగాళ్ళ పై పోలీసులు చర్యలు తీసుకోవాలని బాధితులు మొరపెట్టుకుంటున్నారు.





# కారు ఢీకొని యువ రైతుకు తీవ్ర గాయాలు

**మదనపల్లె క్రైమ్ -సూర్య వాస్తవం:** కారు ఢీకొని యువ రైతు తీవ్రంగా గాయపడ్డ సంఘటన సోమవారం సాయంత్రం కురబలకోట మండలంలో జరిగింది. ప్రమాదానికి సంబంధించి ముదివేడు ఎస్సై దిలీప్ కుమార్ కథనం మేరకు వివరాలు.. మండలంలోని తెట్టు దళిత వాడకు చెందిన యువరైతు తలారి జగదీష్ (40) సొంత పని మీద బైకులో సోమవారం సాయంత్రం అంగళ్లకు వచ్చాడు. పని ముగించుకుని తిరిగి బైక్లో ఇంటికి వెళుతుండగా మార్గమధ్యంలోని గోల్డెన్ వాలి మలుపు వద్ద కారు వేగంగా వచ్చి బైకును ఢీకొంది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ రైతును వెంటనే స్థానికులు చికిత్స కోసం మదనపల్లి జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఆస్పత్రి అత్యవసర విభాగం డాక్టర్లు పరీక్షించి ప్రథమ చికిత్సల అనంతరం అతని పరిస్థితి ఆందోళనకరంగా ఉందని మెరుగైన వైద్యం కోసం తిరుపతి రుయాకు వెళ్లాలని సూచించారు. డాక్టర్ల సలహా మేరకు కుటుంబ సభ్యులు అతన్ని వెంటనే తిరుపతి రుయాకు తరలించారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. కాగా ప్రమాదానికి కారణమైన కారు డ్రైవర్ కారు వదిలి పరారయ్యాడని త్వరలోనే నిందితున్ని పట్టుకుని అరెస్టు చేస్తామని ఎస్ఐ తెలిపారు



# ఐదో తరగతి విద్యార్థినిపై అత్యాచారం

### - కీచకుడైన ప్రిన్సిపల్ భర్త

**రాయచోటి-సూర్య వాస్తవం:** రాయచోటి నియోజక వర్గంలో లక్కిరెడ్డిపల్లిలో అమానుష ఘటన చోటుచేసుకుంది. బాలయోగి గురుకుల బాలికల పాఠశాలలో ఐదో తరగతి చదివే విద్యార్థినిపై అదే పాఠశాల ప్రిన్సిపల్ భర్త అత్యాచారానికి పాల్పడటం కలకలం రేపింది. విషయం బయటకు రావడంతో పాఠశాలలోని మిగతా విద్యార్థినులు పాఠశాల ఎదుట ఆందోళనకు దిగారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# భువనేశ్వరి నగర్‌లో భారీ చోరీ

**మదనపల్లె క్రైమ్ సూర్య వాస్తవం:** పట్టణం లోని భువనేశ్వరి నగర్ లో భారీ చోరీ జరిగింది. ఇంట్లోకి చొరబడిన దొంగలు విలువైన నగలు అపహరించుకు పోయారు. బాధితురాలు ఒకటో పట్టణ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు... భువనేశ్వరి నగర్ ఫస్ట్ క్రాసులో రామచంద్ర, లక్ష్మీదేవి దంపతులు నివాసముంటు న్నారు. రెండు రోజులక్రితం దంపతులు తమ కుమార్తెతో కలిసి ఇంటికి తాళాలు వేసి తిరుపతి లో ఉన్న బంధువుల ఇంటికి వెళ్లారు. సోమవారం తిరిగి ఇంటికి రాగా తలుపు ధ్వంసమై ఉంది. బీరువా తెరిచి వస్తువులు చెల్లాచెదురుగా పడి ఉన్నాయి. బీరువాలోని 80 గ్రాముల బంగారు ఆభరణాలు, 500 గ్రాముల వెండి ఆభరణాలు దొంగలించారు. ఈ మేరకు పోలీసులు ఫిర్యాదు చేయడం తో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## అనుమతి కోసం వెళ్తే..

# బైండోవర్ కేసుల..!



**పత్తికొండ (సూర్య వాస్తవం):** పత్తికొండ పట్టణంలో వినాయక ఉత్సవాలు ఐదు రోజుల నిర్వహించేల అనుమతి కొరకు ఆర్డిఓ, పోలీస్ అధికారుల దగ్గర వెళితే వారు కనీసం మర్యాదగా వ్యవహరించగా పొగ ..... విశ్వహిందూ పరిషత్, గణేష్ ఉత్సవ సమితి సభ్యులపై బైండోవర్ కేసులు పెడతాం అంటూ అధికారులు బెదిరించడం ఎంతవరకు సబబు అని వారు ప్రశ్నిస్తున్నారు. అనుమతులు కొరకు వెళితే కేసులు పెడతామంటూ భయభ్రాంతులకు గురిచేయడం హేయమైన చర్యగ వారు మండిపడ్డారు. ప్రజల కొరకు అధికారుల లేక అధికారుల కోసం ప్రజలు ఉన్నారా అనేది అర్థం కాని పరిస్థితిలో పత్తికొండ ప్రజలు ఉన్నారని తెలిపారు. పత్తికొండ రెవెన్యూ డివిజన్ అయినందుకు పత్తికొండ పట్టణం లో వినాయక చవితి ఉత్సవాలు ఐదు రోజులకు ఎట్టి పరిస్థితుల్లో జరిపి తీరుతామని... అవసరమైతే హైకోర్టు కైనా వెళ్లి కోర్టు ద్వారా అనుమతులు తీసుకోనీ వస్తామని విశ్వహిందూ పరిషత్ , హిందూ సంఘాలు,గణేశ్ ఉత్సవ సమితి సభ్యులు తెలిపారు. ఈ విషయంపై ఎంతటి వరకు అయినా వెళ్తామని వెనక్కు తగ్గే ప్రసక్తే లేదని వారు తెలిపారు.

## వరద ప్రాంతాలను సందర్శించిన అభిరుచి మధు



**నంద్యాల-సూర్య వాస్తవం ప్రతినిధి, సెప్టెంబర్ 02:** నంద్యాలలో ఒకటవ వార్డులోని ఎస్సీ కాలనీ వద్ద మద్దిలేరు వాగును సోమవారం భారతీయ జనతా పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు అభిరుచి మధు, భారతీయ జనతా పార్టీ నాయకులు వరద ప్రాంతాలను పరిశీలించారు.నష్టపోయినటువంటి పంట పొలాలకు ప్రభుత్వ సహాయం అందుతుందని, వరదల్లో మునిగిపోయిన పొలాల రైతులకు హామీ ఇచ్చారు.



# కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా




**నంద్యాల-సూర్య వాస్తవం ప్రతినిధి, సెప్టెంబర్ 02 :** మహానంది మండలం అబ్బీపురం గ్రామం గిరిజన కాలనీ ని ఐటీడీఏలో చేర్చి గిరిజనుల పడుతున్న ఇబ్బందులు, సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ సిపిఐ మహానంది మండల సమితి ఆధ్వర్యంలో నూనె పల్లె ఓవర్ బ్రిడ్జి నుండి ర్యాలీగా బయలుదేరి కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి కలెక్టర్ రాజకుమారి గనియాకి డిమాండ్స్ కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు,సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.బాబా ఫక్రుద్దీన్,సిపిఐ పట్టణ కార్యదర్శి కే ప్రసాద్, సిపిఐ మహానంది మండల కార్యదర్శి ఆర్. సామేలు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి సోమన్న, డివిస్పీఎస్ జిల్లా అధ్యక్షుడు చెన్నయ్య, సిపిఐ జిల్లా సమితి సభ్యుడు. జి హరినాథ్ నర్సింహులు, సిపిఐ మండల సహాయ కార్యదర్శి వెంకటేశ్వర్లు, శాఖ కార్యదర్శి లక్ష్మయ్య, మహిళా నాయకురాలు లక్ష్మీదేవి రమణమ్మ, చిన్న సక్తులు వీరమ్మ 42 గిరిజన కుటుంబాలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు మాట్లడుతూ మహానంది మం డలం అబ్బిపురం గిరిజన కాలనీ ఏర్పడి దాదాపు 20 సంవత్సరాల కిందట ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకుని గిరిజన కాలనీలో 42 కుటుంబాలు జీవిస్తున్నారని ప్రభుత్వం వారికీ ఇళ్ళ పట్టాలు ఇచ్చినప్పటికీ వారు గ్రామ శివారులో నివశిస్తున్నారని . గతంలో ఎన్నోసార్లు యంపిడివో, తహశీల్దారుకు ఇల్లు నిర్మించి మౌళిక వసతులు కల్పించాలని విన్నవించినప్పటికీ ఎలాంటి చర్యలు లేవన్నారు. చెంచులు నివశిస్తున్న కాలనీలో ఎలాంటి మౌళిక వసతులు మంచినీరు, వీధి దీపాలు, రోడ్లు, లేకపోవడంతో వారు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నరన్నారు.

వర్షాలు కురిసినప్పుడు విష జ్వరాల బారిన పడుతున్నారని అలాగే ఇళ్ళల్లోకి విషసర్పాలు, తేళ్ళు వంటివి వస్తున్నాయని అన్నారు. తాము ఎదుర్కొంటున్న సమస్యలను అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినప్పటికీ సమస్యలు పరిష్కరం కాలేదని దీనితో చెంచులతో కలిసి సిపిఐ అద్వర్యంలో ధర్నా చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. కలెక్టర్ స్పందించి విడుదల కాలంలో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు అధికారులను కాలనీ లో ఉన్న సమస్యల వివరాలను తీసుకురమ్మని ఆదేశించారని తెలిపారు. ఇప్పటికైనా గిరిజన సమస్యలను పరిష్కరించకుంటే సిపిఐ అద్వర్యంలో కలసి పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించ వలసి వస్తుందని వారు తెలిపారు.

# గురురాజా పాఠశాల ఉపాధ్యాయులకు క్రీడా పోటీలు



**నంద్యాల-సూర్య వాస్తవం ప్రతినిధి, సెప్టెంబర్ 02:** నంద్యాల పట్టణం ఎన్జీవో కాలనీ శ్రీ గురు రాజ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలోని ఉపాధ్యాయులకు క్రీడా పోటీలను సోమవారం పాఠశాల డైరెక్టర్ పి షేక్షావలిరెడ్డీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన క్రీడా పోటీలను శ్రీ గురు రాఘవేంద్ర విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ పి దస్తగిరి రెడ్డి, డైరెక్టర్ మౌలాలి రెడ్డి క్రీడా పోటీలను ప్రారంభించారు. పాఠశాల ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడా పోటీల్లో వివిధ విభాగాల్లో ఉపాధ్యాయులు పాల్గొని విజేతలుగా నిలిచారు. ఉపాధ్యాయులకు క్రికెట్, ఫుట్బాల్,వాలీబాల్ లో సైకిల్ పోర్టులను నిర్వహించగా ఉపాధ్యాయినిలకు త్రో బాల్, టెన్నికాయిట్, మ్యూజికల్ చైర్స్, తాడు లాగుట, లెమన్ స్పూన్ వివిధ పోర్టులను నిర్వహించారు. ఉపాధ్యాయులు పోటీల్లో ఉత్సాహంగా పాల్గొని విజేతలుగా నిలిచారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన పోటీల్లో ఉపాధ్యాయులు పాల్గొనడం సంతోషంగా ఉందని పాఠశాల డైరెక్టర్ పి షేక్షావలి రెడ్డి తెలిపారు. ఉపాధ్యాయులకు ఆటవిడుపు కోసమే పోటీలను నిర్వహించామని తెలిపారు. విజేతలైన వారికి ఉపాధ్యాయ దినోత్సవం రోజున విజేతలకు బహుమతులు అందజేస్తామని తెలిపారు.





# వైఎస్సార్ గొప్పతనం.. ఎంత చెప్పినా తక్కువే

**- తితిదే మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి**

దివంగత వైఎస్సార్ 15వ వర్ధంతి సందర్భంగా ఆయనకు వైసిపి ముఖ్య నాయకులు ఘన నివాళి అర్పించారు. వైఎస్సార్ తో తన ఆత్మీయ సంబంధాలని తితిదే మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి నెమరువేసుకొన్నారు. వైఎస్సార్ ఆత్మగా పేరుగాంచిన కెవిపి తరువాత ఆ మహనీయుడుతో తనకు సాన్నిహిత్యం ఉందన్నారు. ఇవాళ తాను ఈ స్థితిలో ఉన్నానంటే అది వైఎస్సార్ పుణ్యమే అన్నారు. వైఎస్సార్ కి ముందు ఆయన తండ్రి రాజా రెడ్డితో తనకు ఆత్మీయ అనుబంధం ఉండేది అన్నారు. రాజారెడ్డి ద్వారా వైఎస్ తో తనకు ఏర్పడిన పరిచయం ఆయన తుది శ్వాస వరకు కొనసాగిందన్నారు. అతి సామాన్య వ్యక్తి అయిన తాను వైఎస్సార్ లాంటి గొప్ప వ్యక్తి ప్రేమను చూరగొనడం గర్వంగా ఉందన్నారు. వైఎస్సార్ తో వేలకొద్దీ తియ్యటి జ్ఞాపకాలు ఉన్నాయన్నారు. వైఎస్సార్ ఔన్నత్యం గురించి ఎంత చెప్పినా తక్కువే అన్నారు.

## సామాన్యుడినైన నాకు ఎంపీ పదవి జగన్ పుణ్యమే

**- ఎంపీ గురుమూర్తి**

అనంతరం తిరుపతి ఎంపీ డాక్టర్ మద్దిల గురుమూర్తి మాట్లాడుతూ విద్యార్థి నాయకుడిగా వైఎస్సార్ ను నాలుగు సార్లు కలిసినట్టు చెప్పారు. వైఎస్సార్ ఫీజు రీయంబర్సమెంట్ తోనే తాను చదుకున్న విషయాన్నీ గుర్తు చేసారు. అలాగే ఆరోగ్యశ్రీ పథకం కింద తన తండ్రికి ఆపరేషన్ తోపాటు రైతు రుణమాఫీ కూడా జరిగిందని కొనియాడారు. వైఎస్సార్ భౌతికంగా లేకపోయినా ఆయన అమలు చేసిన సంక్షేమ పథకాలు చిరంజీవిగా నిలిపాయన్నారు. వైఎస్సార్ బాటలోనే ఆయన తనయుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి నడుస్తు న్నారన్నారు. అతి సామాన్యుడు అయిన తనను దేశంలోనె ప్రతిష్టాత్మకమైన తిరుపతి ఎంపీ గా చేయడం వైఎస్ జగన్ గొప్పతనానికి నిదర్శనం అన్నారు. మేయర్ డాక్టర్ శిరీష మాట్లాడుతూ వైఎస్సార్ ను నేరుగా ఎప్పుడూ చూడలేదన్నారు. కానీ వైఎస్సార్ గొప్పతనం గురించి కథలు కథలుగా చెప్పడం విన్నాను అన్నారు. వైఎస్సార్ ఒక స్ఫూర్తిదాయకమైన నాయకుడన్నారు. ఎమ్మెల్సీ సిపాయి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఒక డాక్టరుగా వైఎస్సార్ తో తనకు అనుబంధం ఉందన్నారు. భూమన కరుణాకర్ రెడ్డి చొరవతో తన ఆసుపత్రిని వైఎస్సార్ ప్రారంభించడం మరువలేని జ్ఞాపకం అన్నారు. వైద్య రంగంలో వైఎస్సార్ తీసుకొచ్చిన సంస్కరణలు నేడు అనేక రాష్ట్రాలలో అమలవుతున్నాయి అన్నారు. వైఎస్సార్ ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ ఎంతోమంది పేదల ప్రాణాలు నిలిపిందన్నారు.



ప్రముఖ రాజకీయ విశ్లేషకుడు మాకిరెడ్డి పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్ భవిష్యత్తుని దృష్టిలో పెట్టుకొని ఎన్నో అద్భుతాలు సృష్టించారన్నారు. సాగునీటి రంగానికి ఆయన అధిక ప్రాధాన్యత ఇచ్చారన్నారు. శ్రీ సిటీ, కొప్పర్తి లాంటి పారిశ్రామిక సెజ్ లు వైఎస్సార్ పుణ్యమే అన్నారు. ఆయన మరణం నేటి సమాజానికి తీరని లోటన్నారు. ఈ కార్యక్రమంలో ఆరణి సంధ్య, రామస్వామి వెంకటేశ్వర్లు, ఆదం రాధాకృష్ణా రెడ్డి పార్టీ నాయకులు ఆరె అజయ్, ఎం. రవిచంద్రా రెడ్డి సీనియర్ జర్నలిస్టు రవి కుమార్, నగేష్, ఆదిమూలం శేఖర్, కుమార మంగళం నేతాజీ తదితరులు పాల్గొనున్నారు.

# అర్జీదారుల సమస్యలను బాధ్యతగా పరిష్కరించాలి

**- అర్జీలు బియాండ్ ఎస్ఎల్ఏ పరిధి దాటరాదు**
**- జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి**



**రాయచోటి -సూర్యవాస్తవం:** ప్రజా సమస్యల ఫిర్యాదుల వేదిక కార్యక్రమానికి సంబంధించి ఎప్పటికప్పుడు అర్జీదారుల సమస్యలను బాధ్యతగా పరిష్క రించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను ఆదేశించారు. రాయచోటి కలెక్టరేట్లోని సమావేశ హాలులో సోమవారం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రసెల్ సిస్టం- పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ తోపాటు డిఆర్ఓ సత్యనారాయణరావు, ఎస్డిసి రామ సుబ్బయ్య ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రతి సోమవారం జరిగే ఈ కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించాల న్నారు. ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా అందిన ప్రజల సమస్యలను అత్యంత ప్రాధాన్యతతో పరిష్కరించాలి. ఆన్లైన్ సిస్టంలో కూడా లాగిన్ అయ్యి ఫిర్యాదులను నాణ్యతగా పరిష్కరించాలి. ఈ కార్యక్రమం పై ప్రభుత్వం చాలా ఎక్కువ ఫోకస్ పెడుతోంది. ముఖ్యమంత్రి కార్యాలయం కూడా ఫిర్యా దుల పరిష్కారం పై నేరుగా పర్యవేక్షణ చేయడం జరుగుతుంది. ప్రతి గ్రీవెన్స్ను మరియు ప్రజల నుంచి వచ్చే ఫీడ్ బ్యాక్ ను ప్రభుత్వం సీరియస్ గా పరిశీలిస్తుంది. కాబట్టి అధికారులందరూ ప్రాధాన్యతగా ఫిర్యాదులను నూరు శాతం పరిష్కరించాలి. ఇప్పటికే పెండింగ్లో ఉన్న బియాండ్ ఎస్ఎల్ఏ దరఖాస్తులపై వెంటనే చర్యలు తీసుకుని పరిష్కరించాలి. సమస్యను పట్టుకొని పరిష్కారం కోసం ఎంతో ప్రయాసతో ప్రజలు అధికారుల వద్దకు వస్తారు. వారి సమస్యను సావధానంగా వినాలి. సమస్య ఏమిటి, దానిని ఎలా పరిష్కరించాలన్న విషయాలపై అధికారులకు అవగాహన ఉండాలి. వాటిని బాధ్యతగా పరిష్కరించాలి. ఏవైనా తమ పరిధిలో పరిష్కారం చూపలేని వాటిని తనపై ఉన్నతా ధికారులకు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా కృషి చేయాలి. జిల్లావ్యాప్తంగా క్షేత్రస్థాయిలో మండల, డివిజన్ ప్రధాన కేంద్రా లలో కూడా నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదికను పకడ్బందీగా నిర్వహించి చిత్తశుద్ధితో ప్రజల సమస్యలను బాధ్యతగా పరిష్కరించాలని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం వివిధ సమస్యలతో వచ్చిన ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.

**ప్రజల నుండి అందిన కొన్ని విజ్ఞప్తులు**

రాయచోటి మండలం దిగువ అబ్బవరం గ్రామం కొత్తహరిజన వాడకు చెందిన ఏ భాగ్యమ్మ... గతంలో నాకు కరోనా తో పాటు బ్లాక్ ఫంగస్ కూడా వచ్చింది. దీనికి డాక్టర్ల వద్ద చికిత్స చేయించుకొని మందులు వాడుతున్నాను. పేదరాలనైన నా ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమే. మందులు ఖర్చు భరించలేకు న్నాను. నాపై దయ ఉంచి పింఛను మంజూరు చేయించాలని కలెక్టరుకు అర్జీ సమర్పించారు. పెద్దమండెం మండలం పాపేపల్లి గ్రామపంచాయతీ గురివిరెడ్డి గారి పల్లెకు చెందిన ఎస్ మదార్ సాహెబ్... తమ ఇంటి ముందు ప్రభుత్వ స్థలంలో ఉన్న బావిని పూడ్చివేసి మట్టిని ఎత్తుగా వేసినందున మా ఇంటి ముందు మట్టి దిబ్బలు ఏర్పడ్డాయి. పరిశీలించి తగు చర్యలు తీసుకొని మట్టిదిబ్బలు తొలగించాలని కలెక్టరుకు అర్జీ సమర్పించారు. పీలేరు మండలం లో నల్లగుట్ట యందు నివసించే స్వాతి... నేను పక్షవాతంతో బాధపడుతున్నాను. గతంలో నాకు ఇచ్చిన ఆధార్ కార్డు కాలిపోయింది. ప్రస్తుతం నాకు ఆధార్ కార్డును మరియు పెన్షన్ను మంజూరు చేయవలసినదిగా విన్నవిస్తూ కలెక్టరుకు అర్జీ సమర్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

పెద్దమండెం మండలం పాపేపల్లి గ్రామపంచాయతీ గురివిరెడ్డిగారి పల్లెకు చెందిన ఎస్ మదార్ సాహెబ్... తమ ఇంటి ముందు ప్రభుత్వ స్థలంలో ఉన్న బావిని పూడ్చివేసి మట్టిని ఎత్తుగా వేసినందున మా ఇంటి ముందు మట్టి దిబ్బలు ఏర్పడ్డాయి. పరిశీలించి తగు చర్యలు తీసుకొని మట్టిదిబ్బలు తొలగించాలని కలెక్టరుకు అర్జీ సమర్పించారు. పీలేరు మండలంలో నల్లగుట్ట యందు నివసించే స్వాతి... నేను పక్షవాతంతో బాధపడుతు న్నాను. గతంలో నాకు ఇచ్చిన ఆధార్ కార్డు కాలి పోయింది. ప్రస్తుతం నాకు ఆధార్ కార్డును మరియు పెన్షన్ను మంజూరు చేయవలసినదిగా విన్నవిస్తూ కలెక్టరుకు అర్జీ సమర్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# మహానేతకు ఘన నివాళులు





**సిద్దవటం – సూర్యవాస్తవం:** దివంగత ముఖ్యమంత్రి, మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతి వేడుకలు నిర్వహించిన వైఎస్ఆర్సీపీ సిద్దవటం మండల నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. సిద్దవటం మండలంలోని భాకరాపేట మూడు రోడ్ల కూడలిలో ఉన్న వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి ఆయన 15వ వర్ధంతి సందర్భంగా సోమవారం పాలాభిషేకం చేశారు. పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు జోహార్ వైఎస్ఆర్ అంటు నినాధాలు పలికారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపీ రాష్ట్ర మహిళా కార్యదర్శి ఏకుల రాజేశ్వరిరెడ్డి, రైతు విభాగం జిల్లా కార్యదర్శి పల్లె సుబ్బరామిరెడ్డి, వైఎస్ఆర్ సీపీ అధికార ప్రతినిధి ఉపాసి వెంకటరమణారెడ్డి, జిల్లా మైనార్టీసెల్ కార్యదర్శి వలిచాన్, ఉప మండలాధ్యక్షుడు నారపురెడ్డి శ్రీనివాసులరెడ్డి, ఎంపీటీసీ శివయ్య, కో- ఆప్షన్ సభ్యుడు సయ్యద్ సయ్యద్ నూర్, పార్టీ ప్రధాన కార్యదర్శులు కుప్పం సుబ్బారెడ్డి, నాయకులు కె.వి. సుబ్బయ్య. సర్పంచ్లు ఈశ్వర్ రెడ్డి, మేరువ బాలాజి, రవిశేఖర్ రెడ్డి, ఆలం గోపాలస్వామి, క్రిష్ణచైతన్య, ప్రసాద్ రెడ్డి, నేకనాపురం మాజీ సర్పంచ్ ఎల్లారెడ్డి, ఈశ్వరయ్య, బొగ్గిడివారిపల్లి ఉప సర్పంచ్ ఎల్లారెడ్డి, జ్యోతి వెంకట సుబ్బారెడ్డి, నాయిబ్ రసూల్, రామ్మూర్తి, ఎల్ఐసీ గంగిరెడ్డి, పవన్. ఎం. వెంకట సుబ్బారెడ్డి, ముసలి శ్రీనివాసులరెడ్డి, వెంకట్, పుల్లారెడ్డి, క్రిష్ణారెడ్డి. టి.వెంకటసుబ్బారెడ్డి, పాలకొండారెడ్డి, పిడుగు సుబ్బారెడ్డి, బూసి రాజశేఖర్ రెడ్డి, ప్రదీప్, చెంద్రాయుడు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా వినాయక చవితి ఉత్సవాలు నిర్వహించాలి..!

**-గణేష్ ఉత్సవాల అనుమతులు తీసుకోవాలి**
**- ఎస్ఐ వినోద్ కుమార్**



**దువ్వూరు- సూర్య వాస్తవం:** జిల్లా ఎస్పీ వి. హర్షవర్దన్ రాజు ఆదేశాల మేరకు ప్రతి గ్రామంలో గణేష్ ఉత్సవాల అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని ఎస్ ఐ వినోద్ కుమార్ తెలిపారు. సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో మండలంలోని అన్ని గ్రామాల వినాయక చవితి కమిటీ సభ్యులతో ఎస్ ఐ వినోద్ కుమార్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణేష్ మంటపం ఏర్పాటు చేయదలచిన కమిటీ సభ్యుల వివరాలు, మంటపం ఏర్పాటు చేయు ప్రదేశం, విగ్రహం ఎత్తు, మండపం ఎత్తు, విగ్రహ ప్రతిష్ట ఏ రోజు జరుగుతుంది, నిమజ్జనం ఎక్కడ ఏసమయంలో చేస్తారు. ఏవాహనం ద్వారా నిమజ్జనం చేస్తారు. వంటి వివరాలను నమోదు చేసి దరఖాస్తు చేసుకోవాలన్నారు. ప్రశాంత వాతావరణంలో పండుకుని నిర్వహించుకోవాలని సూచించారు. అందరూ గ్రామాలలో కలిసి మెలిసి ఉత్సవాలు జరుపుకోవాలని ఎస్ఐ సూచించారు. అలాగే ఎలాంటి అసాంఘిక కార్యక్రమా లకు పాల్పడిన కఠిన చర్యలు తప్పవన్నారు. ఏవైనా సమస్యలు జరిగితే కమిటీ సభ్యులు పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని ఆయన హెచ్చరించారు.

# భార్యను హింసించిన కేసులో భర్తకు జైలు

**అనంతపురం క్రైం - సూర్య వాస్తవం:** అనంతపురానికి చెందిన కిరణ్మయిని బళ్లారికి చెందిన రామిశెట్టి శ్రీధర్ తో వివాహం చేసినారు. పెళ్లయ్యాక భార్యాను మానసికంగా శారీరకంగా వేధించడం వలన ఆమె భర్త మీద అత్త అయిన రామిశెట్టి అనురాధపై 2018లో కేసు నమోదు చేశారు. అనంతపురం ఫస్ట్ క్లాస్ అడిషనల్ జ్యుడీషియల్ న్యాయమూర్తి ప్రతిభ కేసు పూర్వపరాలు పరిశీలించి... నిందితుడు అయిన రామిశెట్టి శ్రీధర్ కు 6 నెలల జైలు శిక్ష రూ. 1500 జరిమానా ను విధించారు. ఈ కేసులో శిక్ష పడేటట్లు చేసిన ఎంపీపీ సుచిత్ర, అప్పటి డబ్యు.ఎస్.ఐ సరోజమ్మ, కోర్టు కానిస్టేబుల్ సాలప్ప, కుమార్ ను జిల్లా ఎస్పీ జగదీష్ అభినందించారు.

# ఘనంగా వైఎస్ఆర్ వర్ధంతి వేడుకలు



**హిందూపురంరూరల్ -సూర్యవాస్తవం:** హిందూ పురం నియోజకవర్గం వ్యాప్తంగా వైసిపి నాయకులు ఆధ్వర్యంలో దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి15 వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హిందూపూర్ రూరల్ వైసిపి కన్వీనర్ సంతేబిదనూరు రాము ఆధ్వర్యంలో మిట్టమీద పల్లి క్రాస్లో నిర్వహించిన కార్యక్రమానికి ప్రజా ప్రతి నిధులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు హాజరై దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైయస్సార్ అమర్ రహే, వైయస్సార్ అమర్ రహే అని నినాదాలు చేస్తూ నివాళులర్పించారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా వైసీపీ సీనియర్ నాయ కుడు స్వర్గీయ చౌలూరు రామకృష్ణారెడ్డి సోదరి వైసిపి నాయకురాలు మధుమతి రెడ్డి హాజరై వైయస్సార్ ను స్మరించుకుంటూ ఆయన పరిపాలనలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు గూర్చి వివరించారు, వైయస్సార్ మన మధ్య లేకున్నప్పటికీ ఆయన చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజాసం క్షేమం ప్రజల గుండెల్లో స్థిరిస్థాయిగా ఉన్నాయని మధుమతి రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమం లో జేసిఎస్ కన్వీనర్ గిరి సర్పంచులు వైయస్ భాగ్యమ్మ మూర్తి, నంజప్ప, ఆదెప్ప, మండల కో ఆప్షన్ నెంబర్ చాంద్ భాష, మాజీ కన్వీనర్ శ్రీరామ్ రెడ్డి, నాయకులు తిప్పే రుద్రయ్య అబూబకార్. అప్పి రెడ్డి గోపాల్ రెడ్డి తిమ్మారెడ్డి, రంగనాథ్, చంద్ర, జగన్నాథ్ నాగరాజు రామాంజి తదితరులు పాల్గొన్నారు

# ప్రజా దర్బార్‌కు పోటెత్తిన ప్రజలు

**- జిల్లా నలుమూలల నుంచి భారీగా తరలివచ్చిన అర్జీదారులు**



**రాయచోటి- సూర్యవాస్తవం:** రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సోమవారం రాయచోటి పట్టణంలోని తమ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి ప్రజలు విశేష సంఖ్యలో హాజరయ్యారు. గతంలో ప్రజల సమస్యలు పరిష్కారం కాక ఎన్నో కష్టాలు, కన్నీళ్లతో కాలం వెలదీసిన బాధితులకు రాష్ట్ర రవాణా, యువజన క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి నిర్వహించిన ప్రజా దర్బార్ బాధితులకు భరోసానిస్తోంది. మంత్రి ఉదయం 6 గంటల నుంచి ప్రజల అర్జీలు స్వీకరిస్తూ సమస్యలు పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళు తున్నారు. ప్రజా దర్బార్‌కు వందల సంఖ్యలో ప్రజలు వస్తున్న ప్పటికీ ఏమాత్రం విసిగించుకోకుండా వారిని చిరునవ్వుతో పలకరిస్తూ ముందుకు వెళుతున్నారు. దీంతో బాధితులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి, అనంతపురం, జిల్లాల నుంచి కూడా ప్రజా దర్బార్ కు పలు సమస్యలపై ప్రజలు పోటెత్తారు. వారందరినీ ఆయన ఆప్యాయంగా పలకరిస్తూ అర్జీలు స్వీకరించారు.

# ప్రతి అర్జీకి గడువులోపు పరిష్కారం చూపాలి

**- జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్**

**తిరుపతి-సూర్యవాస్తవం, సెప్టెంబర్ 2 :** మీకోసం – ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా ప్రజల నుండి అందే ప్రతి అర్జీని నిర్దేశిత గడువులోగా పరిష్కారం చూపాలని, రీ ఓపెన్ అయిన ప్రతి అర్జీని జాగ్రత్తగా పరిశీలించాలని జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్ పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లాలోని పలు శాఖల జిల్లా అధికారులు, మండల, గ్రామ స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ప్రజా సమస్యల పరిష్కార వేదిక నందు అందిన ఫిర్యాదుల పరిష్కారం మరియు రీ ఓపెన్ చేసిన ఫిర్యాదులపై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... మీకోసం – ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా ప్రజల నుండి అందిన ప్రతి అర్జీని నిర్దేశిత గడువులోగా పరిష్కారం చూపుతూ, రీఓపెన్ కాకుండా జాగ్రత్తగా పరిశీలించాలని తెలిపారు. మీకోసం ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అందిన ప్రజల సమస్యలకు సంబంధించిన అర్జీలకు పరిష్కార దిశగా అధికారులు కృషి చేయాలని తెలిపారు. అర్జీదారుని సమస్యను క్షుణ్ణంగా పరిశీలించి, పరిష్కరించిన అర్జీల వివరాలను ఆన్లైన్లో నమోదు చేయాలని అన్నారు. పరిష్కరించలేని ఫిర్యాదు ఐనచో సదరు కారణాన్ని అర్జీదా రునికి స్పష్టంగా తెలియచేయాలని,వారితో స్వయంగా మాట్లాడాలని తెలిపారు. నిర్ణీత గడువు దాటితే చర్యలు ఉంటాయని తెలిపారు. జల జీవన్ మిషన్ పథకం కు సంబంధించిన పల్స్ సర్వేలను త్వరిత గతిన పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వీడియో కాన్ఫరెన్స కు తిరుపతి ఆర్ డి ఓ నిశాంతి రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి పెంచల కిషోర్, ఇతర మునిసిపల్ కమిషనర్లు, ఆర్డీఓ లు, గ్రామ వార్డు సచివాలయ అధికారిణి సుశీల దేవి, డిప్యూటీ సీఈఓ ఆదిశేషరెడ్డి, పిడి డిఆర్డీఏ ప్రభావతి, జిల్లా సాంఘిక సంక్షేమ మరియు సాధికార అధికారి చెన్నయ్య తదితర జిల్లా స్థాయి మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS , 13-2-819-2 RAMBOW RESIDENCE , RTC BUS STAND ROAD, SRINIVASA NAGAR, ANANTAPURAM, ANDHRAPRADESH-515001, GSTIN : 37AAJF15233N1ZY, TEL: 7672042522.VIJ. ADDRESS : SHEETAL APARTMENT, TF2 DR NO : 30-2-15/IE VIJAYAWADA-10, EDITOR : M.IRSHAD BAIG, CELL : 918500425222 (FOUNDER -N.ARIF ALI )